V3 NEWS
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
13-09-2024
సంపుటి : 01 | సంచిక : 131 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

## పుతిన్‌తో అజిత్ దోవల్ భేటీ

- భారత్ బలపడుతోంది..
- ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడం సంతోషకరం
- తమ భాగస్వామ్యం ఊపందుకోంది
- భారత్‌ను,మోదీని ప్రశంసించిన రష్యాఅధ్యక్షుడు
- తనకు వ్యక్తిగతంగా కలిసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన దోవల్



2

“ ఫిరాయింపు చట్టం కఠినంగా ఉండాలి..అలా ఉంటే తమ ప్రభుత్వానికి డోకా లేదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యాబలం 65గా ఉంది.. ఎవరూ పార్టీ మారకపోతే తమకే మేలు .. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు తమ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో కూల్చేస్తాం అంటున్నాయి..చట్టం కఠినంగా ఉంటే ఆ పరిస్థితి రాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ ఫిరాయింపులపై ఇటీవల తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.హైకోర్టు తీర్పుపై తామింకా అధ్యయనం చేయలేదని అన్నారు. అందుకే దానిపై ఇప్పుడే స్పందించలేనని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు సైకలాజికల్ గేమ్ ఆడుతున్నారని.. ఎవరి కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఉండదు అని చెప్పారు.



### కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే..

# ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ ఎలా ఇచ్చారు?

### బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి..

### కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వొద్దా?

సభ్యుల సంఖ్య 38 మంది అని ప్రకటించినప్పుడు బీఆర్ఎస్ అభ్యంతరం చెప్పలేదు

పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే తమకే మేలు

దిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

**దిల్లీ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆయన గురువారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. రాష్ట్ర రాజకీయాలు, మంత్రివర్గ విస్తరణ వంటి పలు అంశాలపై చర్చించారు. వర్షాలు-వరదలపైనా ఇరువురు మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని, అసెంబ్లీ చివరిరోజు బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించారని తెలిపారు. 38 మంది అని ప్రకటించినప్పుడు బీఆర్ఎస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. 2019 నుంచి అక్బరుద్దీన్ మిగతా2లో...



2

## తెలంగాణ సర్కారుకు హైకోర్టులో ఊరట

- నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ
- తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్‌ఎల్‌డీసీని ఆదేశాలు

### ఐదేళ్ల బాలికపై హత్యాచారం కేసులో

# దోషికి మరణశిక్ష

- బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.10లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- సంగారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు
- ఐదేళ్ల బాలికకు కూల్ డ్రిరకులో మద్యం కలిపి తాగించిన బీహార్‌కు చెందిన గఫార్‌ఖాన్
- 11నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం
- చనిపోయేంత వరకు ఉరితీయాలని తీర్పు
- నేరస్థుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ రూపేష్ అభినందనలు




2

### కేసీఆర్ రైతును రాజు చేస్తే..

## రేవంత్ రైతు ప్రాణాలను తీస్తున్నాడు

- కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది
- రైతు రుణమాఫీ, రైతు భరోసా బోగస్
- అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటున్నారు
- ఇంకా ఎంతమంది రైతులు ప్రాణాలను బలిపెట్టాలి..?
- మాటతప్పిన సీఎంను ఏం చేయాలి..?
- సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్



2

# కౌశిక్‌రెడ్డి vs అరికెపూడి

- ఇద్దరి మధ్య సవాళ్లు.. ప్రతి సవాళ్లు
- తెలంగాణలో వేడెక్కిన రాజకీయం
- కౌశిక్‌రెడ్డి ఇంటికెళ్లిన అరికెపూడి గాంధీ
- ఉద్రిక్తత..అక్కడే బైఠాయింపు..
- ఇరువర్గాల మధ్య ఘర్షణ
- అరెస్టు చేసిన పోలీసులు
- ఇదేం ఇందిరమ్మ రాజ్యం.. అంటూ హరీష్ రావు ఫైర్

9




తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మధ్య సవాళ్ల పర్వంతో హైటెన్షన్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. 'నీ ఇంటికొస్తా.. నట్టింటికొస్తా.. నీ ఇంటిపైనే బీఆర్ఎస్ జెండా ఎగరేస్తా'.. ఇది కౌశిక్‌రెడ్డి సవాల్..! 'దమ్ముంటే నా ఇంటికి రా.. నువ్వో నేనో తేల్చుకుందాం'.. ఇది అరికపూడి గాంధీ ప్రతిసవాల్..! ఫిరాయింపుల ఎపిసోడ్‌లో నిన్న చీరా-గాజులు చూపిస్తూ కౌశిక్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు అగ్గి రాజేసింది.. ఇప్పుడు అది మరింతగా భగ్గుమంది..! కౌశిక్‌రెడ్డి మాటలను సీరియస్‌గా తీసుకున్న గాంధీ ఆయన ఇంటికి వెళ్లడంతో ఉద్రిక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అరికెపూడి గాంధీని, ఆయన అనుచరులను పోలీసులు అరెస్టు చేశారు.

### రాజ్యాంగం పట్ల ఆయనకి కనీస

# అవగాహన లేదు

- దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి
- అతడు వ్యవహరించిన తీరు బాధాకరం
- దేశానికి 5 వేల ఏళ్ల నాగరికత ఉంది
- ఆ వ్యక్తికి అర్థం కావడం లేదు
- రాహుల్ గాంధీపై ఉపరాష్ట్రపతి ధనఖడ్ మండిపాటు



2

## ఎస్సీ వర్గీకరణపై ఆరుగురు సభ్యులతో కమిటీ

అధ్యక్షునిగా మంత్రి ఉత్తమ్

సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, సీతక్క, దామోదర నరసింహ, ఎంపీ మల్లు రవి

అన్ని అంశాలను అధ్యయం చేసి

ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న కమిటీ



2

### వామపక్ష యోధుడు

## సీతారాం ఏచూరి

# ఇక లేరు



### ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో నాలుగువారాలుగా చికిత్సపొందుతూ మృతి

- ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు
- విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి అడుగులు
- సీపీఎంలో అనేక పదవులు చేపట్టిన నేత
- ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.
- ఇందిర పక్కనే నిల్చుని.. ఆమె రాజీనామాకు డిమాండ్ చేసిన ఏచూరి!
- రాజ్యసభలో నిత్యం ప్రజాసమస్యలపై గళం విప్పిన నాయకుడు
- నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర పోషించారు.
- యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్స్ ముసాయిదా రూపకల్పలో కీలకంగా వ్యవహరించారు
- తన జీవితాన్నే కాదు.. చివరకు తన దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితమిచ్చారు

**విశ్వంభర, న్యూస్ నెట్వర్క్:**

ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్తో దిల్లీ ఎయిమ్స్ కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్టా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

**బాల్యం హైదరాబాద్లోనే..**

సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై) లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర మిగతా2లో...

### తన జీవితాన్నే కాదు.. చివరకు తన దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితమిచ్చారు

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకే కాదు.. దేశ రాజకీయాలకూ తీరని లోటు అని చెప్పవచ్చు. విద్యార్థి దశనుంచే వామపక్ష భావాలను అలవరచుకున్న ఆయన.. తుదిశ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాల్లో బతికారు. తన జీవితాన్నే కాదు.. చివరకు తన దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితమిచ్చారు. మరణించిన తర్వాత కూడా ఆయన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల బోధన, పరిశోధనల కోసం దానం చేస్తున్నట్లు ఏచూరి కుటుంబీకులు ప్రకటించారు.

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి

### దేశాలతో ఐకమత్యంగా ముందుకుసాగడమే భారత్ లక్ష్యం

- ప్రస్తుతం అనేక దేశాలు యుద్ధాల్లో మునిగితేలుతున్నాయి
- భారత్ 90 దేశాలకు ఆయుధాలు, పరికరాలను ఎగుమతి చేస్తోంది
- జోద్‌పూర్‌లో వాయుసేన విన్యాసాలను వీక్షించిన రాజ్ నాథ్ సింగ్



2



### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 107 | ₹ 129 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 187 | ₹ 213 |

### ఏపీలో ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు

## అపార అవకాశాలు

2

# తెలంగాణ సర్కారుకు హైకోర్టులో ఊరట

**విశ్వంభర, హైదరాబాద్:** విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రూ. 261 కోట్లు చెల్లించాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేయడంతో తెలంగాణ డిస్కంలు విద్యుత్ కొనుగోలు బిడ్ లో పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. ఉదయం నుంచి విద్యుత్ కొనుగోలుబిడ్లు వేయకుండా పవర్ ఎక్చేజీలు నిలిపివేశాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన హైకోర్టు.. నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్ కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. తదుపరి విచారణను దసరా సెలవుల తర్వాత చేపడతామని వాయిదా వేసింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్ లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డంకి తొలగిపోయింది.

## కేసీఆర్ రైతును రాజు చేస్తే.. రేవంత్ రైతు ప్రాణాలను తీస్తున్నాడు

**హైదరాబాద్:** అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. రుణమాఫీ కాలేదని కొందరు.. రైతు భరోసా అందక ఇంకొందరు అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారినా.. కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతును రాజు చేస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ అన్నదాతల ప్రాణాలను తీస్తుందంటూ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ బోగస్.. రైతు భరోసా కూడా బోగస్ అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు.

**నిన్న సురేందర్ రెడ్డి.. నేడు సాగర్ రెడ్డి..**

అటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా రుణమాఫీ కాకపోవడంతో మేడ్చల్‌లో వ్యవసాయ కార్యాలయం సాక్షిగా రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. తన తల్లికి, తనకు ఉన్న రుణం మాఫీ కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాకు బలైపోయాడని కేటీఆర్ తెలిపారు. భార్యాభర్తలిద్దరిలో ఒక్కరి కూడా రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో జగిత్యాలలో పురుగుల మందు తాగి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు రైతు సాగర్ రెడ్డి. తన పేరిట ఉన్న లక్షన్నర రుణం, తన భార్య పేరిట ఉన్న లక్షా 60 వేల రుణంలో ఏ ఒక్కరి రుణం మాఫీ అయినా గట్టెక్కుతానని గంపెడాశలు పెట్టుకుని దారుణంగా మోసపోయాడని కేటీఆర్ పేర్కొన్నారు.

**మాట తప్పిన సీఎంను ఏం చేయాలి..?**

ముఖ్యమంత్రి చేసిన తీరని ద్రోహానికి ఇంకా ఎంతమంది రైతులు ప్రాణాలను బలిపెట్టాలి..? ఏకకాలంలో అందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ అని ఇచ్చిన మాటతప్పిన సీఎంను ఏం చేయాలి..? డిసెంబర్‌లో పెట్టిన డెడ్ లైన్ సెప్టెంబర్ దాటినా అమలుకాకపోతే దగాపడ్డ అన్నదాతలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలి..? రూ. 49,500 వేల కోట్ల రుణమాఫీలో పావుశాతం కూడా చేయకుండా చేతులెత్తేసినందుకు రైతన్నలకు క్షమాపణలు చెప్పాలి రేవంత్ సర్కార్. ఇంకెంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ కళ్ళు చల్లారుతాయి? రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు చేయటం కాదు రాష్ట్రం లో ఏం జరుగుతుందో చూడు.. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు.. దైర్యంగా ఉండాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు.

# రాజ్యాంగం పట్ల ఆయనకి కనీస అవగాహన లేదు..

**దిల్లీ:** అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ పరోక్షంగా రాహుల్పై మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు."రాజ్యాంగం, జాతీయ ప్రయోజనాల గురించి ఆ వ్యక్తికి కనీస ఆలోచన కూడా లేదు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి శత్రువులతో చేతులు కలపడంకన్నా జుగుప్సాకరమైన అంశం మరొకటి ఉండదు. దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి. కానీ, అతడు వ్యవహరించిన తీరు బాధాకరం. దేశ స్వాతంత్య్రం, రక్షణ కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారు. ఎందరో మహిళలు తమ భర్త, పిల్లలను కోల్పోయారు. మన జాతీయవాదాన్ని అపహాస్యం చేయలేము. దేశానికి 5 వేల ఏళ్ల నాగరికత ఉందన్న విషయం ఆ వ్యక్తికి అర్థం కావడం లేదు" అని రాహులను ఉద్దేశిస్తూ పరోక్షంగా ధనడ్ వ్యాఖ్యానించారు.

**ఇది ఆయన అజ్ఞానం..**

"మహనీయుల కృషి ఫలితంగా పవిత్రమైన రాజ్యాంగం అవతరించింది. కానీ, కొందరు మాత్రం దేశాన్నివిభజించాలనుకుంటున్నారు. ఇది వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోంది" అంటూ నిప్పులు చెరిగారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ అక్కడ ఆయా సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లు సహా ఇతర అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి. దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెతుతున్నాయి. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్కు అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రిజర్వేషన్లపై తాను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తామని క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధనడ్ కాంగ్రెస్ నేతపై ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే.. ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ ఎలా ఇచ్చారు?

(మొదటి పేజీ తరువాయి)

పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారు? అని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ ఎలా ఇచ్చారు? అని సీఎం ప్రశ్నించారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వొద్దా? అని అడిగారు. బతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ చేసిన వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. కౌశిక్‌రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదేనన్న ముఖ్యమంత్రి కోర్టుల నిర్ణయాలు తమకే మేలు చేస్తాయని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యేలు చేజారకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం బలంగానే ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు.




# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఇక లేరు

(మొదటి పేజీ తరువాయి)

సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్ లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందాకు మేనల్లుడు. ఏచూరి బాల్యం హైదరాబాద్లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్లోమెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్నికొనసాగించలేకపోయారు. సీతారాం మొదటి భార్య ఇంద్రాణి మజుందార్. జర్నలిస్టు సీమా చిశ్తీని రెండో వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం.

**-విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి..**

ఎస్ఎఫ్ఏ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఎంలో చేరారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయిన వారిలో ఆయన కూడా ఒకరు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్తో కలిసి జేఎన్ యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేం కమిటీలో చేరారు. 1992లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు.పార్టీ నేత సహకారంతో హరికిషన్ సింగ్ సుర్జీత్ అంచెలంచెలుగా ఏచూరి ఎదిగారు.



**నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర..**

ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ , యునైటెడ్ ఫ్రంట్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ప్రభుత్వానికి సీపీఎం బయటి నుంచి మద్దతు ఇచ్చింది. తొలిసారి ఏర్పడ్డ యూపీఏ ప్రభుత్వానికి కూడా లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఆ సమయంలోనూ ఏచూరి కీలక పాత్రను పోషించాడు. పాలసీ మేకింగ్‌లో కాంగ్రెస్ పార్టీపై ఆయన వత్తిడి తీసుకొచ్చారు.ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్స్ ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు.

**ఇందిర పక్కనే నిల్చుని.. ఆమె రాజీనామాకు డిమాండ్ చేసిన ఏచూరి!**

ఎమర్జెన్సీ తర్వాత జేఎన్‌యూ విద్యార్థి సంఘం నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన సీతారాం ఏచూరి.. వర్సిటీపై తనదైన ముద్ర వేశారు. వామపక్ష భావజాలం వ్యాప్తికి కృషి చేశారు. ఈనాటికీ జేఎన్ యూ పై ఎస్ఎఫ్ఏ పట్టు కొనసాగుతోందంటే అప్పట్లో ప్రకాశ్ ఖారత్‌తో కలిసి ఆయన వేసిన పునాదులే!. ఎమర్జెన్సీ తర్వాత నిర్వహించిన ఎన్నికల్లో ప్రధాని పదవి కోల్పోయిన ఇందిర.. జేఎన్‌యూ ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తున్నారు. అది 1977 మార్చి నెల. ఓ రోజు ఉదయాన్నే ఢిల్లీవీధుల్లో కొంతమంది జేఎన్ యూ విద్యార్థులు ర్యాలీ తీశారు. నూనుగు మీసాల వయసు ఉన్న యువకుడు ఆ సమూహానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. కాసేపటికే ఆ విద్యార్థి బృందం నేరుగా ఇందిరా గాంధీ ఇంటి ముందుకు చేరింది. దీంతో కాసేపటికే ఇంట్లోంచి బయటకు వచ్చిన ఇందిర.. విద్యార్థి నేతలతో సమావేశమయ్యారు. డిమాండ్లు అడిగి తెలుసుకున్నారు. అంతలోనే ఆ విద్యార్థి నాయకుడు తమ డిమాండ్లు చదివి వినిపించారు. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏచూరి నేతృత్వంలోని విద్యార్థులు నేరుగా ఆమె నివాసం వద్దకు చేరి డిమాండ్ చేయడంతో కొన్నాళ్ల తర్వాత ఆమె తన పదవికి రాజీనామా చేశారు. దేశ రాజకీయాల్లో ఐరన్ లేడీగా పేరున్న ఇందిర పక్కన నిల్చుని.. ఆమె రాజీనామాకే డిమాండ్ చేసిన ఆ విద్యార్థి నాయకుడే సీతారాం ఏచూరి. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఇదే విషయాన్ని పంచుకుంటూ పాత చిత్రాన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఎయిమ్స్ చికిత్స పొందుతూ ఏచూరి కన్నుమూసిన వేళ.. ఈ ఘటనకు సంబంధించిన చిత్రం ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఐదేళ్ల బాలికపై హత్యాచారం కేసులో దోషికి మరణశిక్ష

**విశ్వంభర, సంగారెడ్డి:** అది హైదరాబాద్ మహానగర శివారు సంగారెడ్డిలోని పారిశ్రామిక ప్రాంతం. అక్కడ ఆరేళ్ల చిన్నారి డెడ్‌బాడీని పోలీసు ఇన్వెస్టిగేషన్‌కు సవాలు విసిరింది. స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం అక్కడో మృతదేహాన్ని అఘాయిత్యానికి పాల్పడి హతమార్చినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చిన్నారి మృతికి అసలు కారణాలేంటి? పోలీసు కోణంలో టార్చ్ వేసి చూస్తే నమ్మలేని భయాలు కనిపిస్తున్నాయి. చివరికి నిందితుడిని పట్టుకుని కోర్టు ముందు ఉంచారు పోలీసులు. ఎట్టకేలకు కఠిన శిక్ష విధించింది పాస్ట్ ట్రాక్ కోర్టు.మైనర్ బాలికపై లైంగిక దాడి, హత్య కేసులో దోషికి మరణశిక్ష విధిస్తూ పోక్సో పాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆరేళ్ళ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన గఫార్ ఖాన్ అనే వలసకూలీకి ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రు. పది లక్షల పరిహారం ఇవ్వాలని గురువారం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ తీర్పు చెప్పింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆరేళ్ళ బాలిక తాత, కుటుంబీకులు పనికి వెళ్లగా, ఐదేళ్ల బాలిక ఇంటి వద్దే ఉంది. బీహార్ కు చెందిన 56 ఏళ్ల వలస కూలీ గఫార్ ఖాన్ పక్క గదిలో ఉంటున్నాడు. గతేడాది అక్టోబర్ 16న గఫార్ ఖాన్ మద్యం సేవించి ఐదేళ్ల పాపకు కూల్ డ్రిరక్ తాగించి తీసుకొని వస్తానని చెప్పి వెళ్ళాడు. అయితే మద్యం కలిపిన కూల్ డ్రిరక్ తాగించి పత్తి చేనులోకి తీసుకువెళ్ళి పాపపై అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెబుతుందేమోనన్న ఉద్దేశంతో ఆమెను హత్య చేశాడు. కనిపించకుండా పోయిన చిన్నారి విగతజీవిగా మారడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు కుటుంబసభ్యులు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.కేసు విచారణకు పోక్సో పాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారు. ఘటన జరిగిన 11 నెలల వ్యవధిలోనే న్యాయస్థానం విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు ఇచ్చింది. కేసు పూర్వపరాలు, ఆధారాలు పరిశీలించిన స్పెషల్ పోక్సో జడ్జి.. గఫార్ ఖాన్ ను దోషిగా తేల్చి చనిపోయేంత వరకు ఉరి తీయాలని తీర్పునిచ్చారు. బాధితురాలి కుటుంబసభ్యులకు 10 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వవలసిందిగా న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, హై కోర్ట్ నుంచి స్పీడ్ ట్రయల్ అనుమతి తీసుకున్నారు. కేవలం 11 నెలలలో నిందితుడికి ఉరి శిక్ష పడేలా చేశారు. నేరస్థుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ రూపేష్ అభినందించారు.

# పుతిన్‌తో అజిత్ దోవల్ భేటీ

**పీటర్స్‌బర్గ్:** రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కాన్‌స్టాంటినోవ్‌స్కీ ప్యాలెస్‌లో భారత ప్రధాని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ మాస్కో పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మరోసారి కజాన్‌లో ప్రధాని మోదీ కోసం ఎదురు చూస్తున్నామన్నారు. అక్టోబరు 22న కజాన్‌లో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నాను." అని పుతిన్ అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ల ఈ సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో తీసుకోవల్సిన అవకాశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అజిత్ దోవల్ ప్రధాని తరపున కృతజ్ఞతలు తెలిపారు. తన ఇటీవల ఉక్రెయిన్ పర్యటనకు సంబంధించిన సమాచారాన్ని పంచుకున్న నరేంద్ర మోదీ గురించి కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. దోవల్ తనను వ్యక్తిగతంగా కలిసే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. టెలిఫోన్ సంభాషణలో ప్రధాని చెప్పినట్లుగా, ఉక్రెయిన్ పర్యటన, జెలెన్స్కీతో సమావేశం గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని దోవల్ చెప్పారు. ప్రధాని మోదీ స్వయంగా వచ్చి దాని గురించి చెప్పాలనుకున్నారు. అనుహ్యంగా తాను రావల్సి వచ్చిందన్నారు. ఈ సంభాషణ క్లోజ్డ్ ఫార్మాట్‌లో జరిగింది. ఇద్దరు నాయకులు మాత్రమే ఉన్నారు. ప్రధానితో ఉన్నాను, ఈ సంభాషణకు నేనే సాక్షి అని దోవల్ పుతిన్‌కు వివరించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం పెరుగుతున్న ప్రపంచ స్థాయి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని మరోసారి ప్రశంసించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో భారత ఎన్ఎస్ఏ అజిత్ దోవల్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ భారత్‌ను ప్రశంసించారు. తమ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఊపందుకుందని, మరింత బలపడుతోందని రష్యా పుతిన్ స్పష్టం చేశారు. దాని గురించి మేము సంతోషంగా ఉన్నామన్నారు. భారతదేశం బలపడుతుండటం, దాని ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఈ విజయం సాధ్యమని పుతిన్ స్పష్టం చేశారు.

# ఆలిండియా బుచ్చిబాబు టోర్నీలో హైదరాబాద్ ఘన విజయం

- ఏడేళ్ల తర్వాత తిరిగి ఈ ట్రోఫీ సాధించిన తెలంగాణ జట్టు
- ప్లేయర్లను అభినందించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు
- టీమ్‌ను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు




**విశ్వంభర, హైదరాబాద్:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు ఏడేళ్ల తర్వాత తొలిసారిగా ట్రోఫీ సాధించింది. బుధవారం తమిళనాడులోని దిండిగల్‌లో చత్తీశ్‌గఢ్‌తో ముగిసిన ఫైనల్లో హైదరాబాద్ జట్టు 243 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్ జట్టు ఈ ట్రోఫీను సాధించడంపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కార్యదర్శి దేవ్‌రాజ్ హర్షం వ్యక్తం చేశారు. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడి రాష్ట్రానికి ట్రోఫీ అందించినందుకు జట్టు మొత్తాన్ని అభినందించారు. ఫైనల్లో చెలరేగి, హైదరాబాద్ గెలుపులో కీలకపాత్ర పోషించిన సెంచరీ హీరో రోహిత్ రాయుడు (155 తొలి ఇన్నింగ్స్), హాఫ్ సెంచరీలతో అలరించిన అభిరథ్ రెడ్డి, కెప్టెన్ రాహుల్ సింగ్, బౌలింగ్‌లో చెలరేగిన తనయ్ త్యాగరాజ్, అనికేత్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించారు. హైదరాబాద్ చేరుకున్నాక జట్టు సభ్యులను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జగన్‌మోహన్ రావు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై ఆరుగురు సభ్యులతో కమిటీ

**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ కో-చైర్మన్ గా మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధరాబాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవిని ప్రభుత్వం నియమించింది. ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఈ అంశంతో ముడిపడి ఉన్న అన్ని అంశాలపై కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

## దేశాలతో ఐకమత్యంగా ముందుకుసాగడమే భారత్ లక్ష్యం

**జైపూర్:** రాజస్థాన్లోని జోధ్‌పుర్ లో జరుగుతున్న భారత వాయుసేన విన్యాసాలను కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ వీక్షించారు. అనంతరం వివిధ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలపై ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని అన్ని దేశాలు తమ భాగస్వామ్యాన్ని, సహకారాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం అనేక దేశాలు యుద్ధాల్లో మునిగితేలుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ తరుణంలో వాటన్నింటితో ఐకమత్యంగా ముందుకుసాగడమే భారత్ ముందున్న లక్ష్యమని ఆయన వివరించారు. తేలికపాటి యుద్ధ విమానాలు, సెన్సార్లు, రాడర్ల తయారీ రంగాల్లో భారత్ ఎక్కువ స్వావలంబనను సాధిస్తోందన్నారు. ఇక, గతంలో ఇతర దేశాల నుంచి ఆయుధాలు, పరికరాల పరంగా దిగుమతి చేసుకొనే దేశంగా మాత్రమే భారత్ కనిపించేదన్నారు. ప్రస్తుతం భారత్ దాదాపు 90 దేశాలకు పైగా ఆయుధాలు, పరికరాలను ఎగుమతి చేస్తోందని తెలిపారు.ఇక, ఈ తారంగ్ శక్తి విన్యాసాల్లో అమెరికా, ఆస్ట్రేలియా, గ్రీస్ విమానాలు సైతం పాల్గొంటున్నాయి. ఈ విన్యాసాలు ఆగస్టు 30న ప్రారంభం కాగా ఈనెల 14 వరకు కొనసాగుతాయి.

## ఏపీలో ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అపార అవకాశాలు

- ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల
- అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే
- ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు
- సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతాం
- పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తాం
- సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష

**విశ్వంభర, అమరావతి:** ఏపీలో ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, ఆహారశుద్ధి పరిశ్రమలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలా లబ్ధి చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఏడు క్లస్టర్లను పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు.



# 'సీఎం పదవికి రాజీనామా చేయడానికి నేను సిద్ధం'

## - మమతా బెనర్జీ సంచలన కామెంట్స్



**కోల్‌కతా :** ప్రజల కోసం సీఎం పదవికి రాజీనామా చేయడానికి సిద్ధం అని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రి జూనియర్ వైద్యురాలి హత్యాచారం విషయంలో న్యాయం జరగాలని తాను కూడా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఘటనపై ప్రతిష్టంభన తొలగించడానికి జూనియర్ డాక్టర్లతో చర్చలు జరపడానికి మూడుసార్లు ప్రయత్నించినట్లు తెలిపారు. వైద్యుల ఆందోళనల నేపథ్యంలో ఇప్పటి వరకూ 27 మంది మరణించారు, 7 లక్షల మంది రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆర్‌జీ కర్ ప్రతిష్టంభనకు నేడు ముగింపు లభిస్తుందని ఆశించిన బంగాల్ ప్రజలకు క్షమాపణలు చెప్పారు.

''ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉంది. అందువల్ల జూనియర్ వైద్యులు డిమాండ్ చేసినట్లు చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయలేం. అయితే, ఈ భేటీ వీడియో రికార్డింగ్‌కు ఏర్పాట్లు చేశాం. సుప్రీంకోర్టు అనుమతితో ఆ ఫుటేజీని వైద్యులకు అందజేస్తాం. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోను. పెద్దవాళ్లం కాబట్టి వారిని క్షమిస్తాను'' అని మమతా బెనర్జీ చెప్పారు.

సీఎంతో జూనియర్ వైద్యుల చర్చల నేపథ్యంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. సీఎంతో భేటీని లైవ్ టెలికాస్ట్ చేయాలని జూనియ ర్ డాక్టర్లు పట్టుబట్టారు. అలాగే, 30మంది వైద్యుల బృందాన్ని చర్చలకు అనుమతించాలన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం 15మందికే అనుమతి ఉంది అని చెప్పింది. దానికి ఒప్పుకోని వైద్యుల బృందం, తాము 30మంది వెళ్తామని ప్రకటించింది. దీంతో చర్చలపై ప్రతిష్టంభన నెలకొంది.

మరోవైపు, వైద్యులతో భేటీ అయ్యేందుకు తాను దాదాపు రెండు గంటలపాటు వేచి చూసినట్లు మమత తెలిపారు. ఈ నేపథ్యంలో డీజీపీ రాజీవ్ కుమార్, ఎడీజీ (దక్షిణ బెంగాల్) సుప్రతిమ్ సర్కార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ వైద్యుల బృందంతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా బంగాల్ సీఎస్ స్పందించారు. "లైవ్ స్ట్రీమింగ్ కుదరదని మేము వైద్యులకు లేఖలో తెలిపాం. అయితే, సమావేశం మొత్తాన్ని డాక్యుమెంటేషన్ చేస్తామని చెప్పాం. ముఖ్యమంత్రి దాదాపు రెండు గంటల పాటు చర్చల కోసం ఎదురు చూశారు. మేము వైద్యులను ఒప్పించేందుకు ప్రయత్నించాం. కాని వారు ఈ సమావేశానికి హాజరుకావాలని అనుకోవడం లేదు.'' అని సీఎస్ పంత్ అన్నారు.

'మా డిమాండ్లు న్యాయమైనవేస...

అయితే, ఈ చర్చల ప్రతిష్టంభనకు కారణం ప్రభుత్వమే అని జూనియర్ డాక్టర్లు తప్పుబట్టారు. చర్చలను లైవ్ టెలికాస్ట్ చేయకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని ఆరోపించారు. దానికి తమను నిందించడం దురదృష్టకరమని చెప్పారు. "సీఎం చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరం. మేము చర్చలు జరగాలనే కోరుకున్నాం. కానీ, చర్చల ప్రత్యక్ష ప్రసారాన్ని అనుమతించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించింది. మా డిమాండ్లు న్యాయమైనవే. సమావేశం పారదర్శకత కోసమే మేము లైవ్ టెలికాస్ట్ చేయాలని కోరాము." ఓ జూనియర్ వైద్యుడు తెలిపాడు.

'రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వంపై చర్యలుస....

ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఘటనపై ప్రజలందరూ గుర్రుగా ఉన్న దృష్ట్యా, తాను బంగాల్ సీఎం మమతా బెనర్జీతో ఎలాంటి బహిరంగ వేదికను పంచుకోనని గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ అన్నారు. తాను కూడా సామాజికంగా ముఖ్యమంత్రిని బహిష్కరిస్తానని వీడియో సందేశంలో తెలిపారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆమెపై క్రియాశీలక చర్యలు తీసుకుంటాను. రాజ్యాంగ బాధ్యతల కే పరిమితం నా పాత్ర పరిమితం అవుతుంది. నేను బంగాల్ ప్రజలకు కట్టుబడి ఉన్నాను. అభయ తల్లిదండ్రులకు, ఆమెకు న్యాయం జరగాలను నిరసనల చేస్తున్న వారి కోసం కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటిస్తున్నాను. తన బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని నేను భావిస్తున్నాను.

# సీతాఫల్మండిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**విశ్వంభర, సీతాఫల్మండి :** రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు సీతాఫల్మండి డివిజన్ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి అకారం రమేష్ ఫైర్ అయ్యారు. సీతాఫల్మండి చౌరస్తాలో గురువారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం పై దేశంలో ఉన్న కోర్టులు, రాజకీయాల మీద, ఎన్నికల కమిషన్ మీద, ప్రజల మీద కూడా విశ్వాసం లేని వ్యక్తి రాహుల్ గాంధీ ఇక్కడ మాట్లాడే దమ్ము లేక ఎక్కడో విదేశాలకు వెళ్లి భారతజాతీ ఆత్మ గౌరవాన్ని కించపరిచే పద్ధతిలో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి దేశం పట్ల ఎలాంటి వైఖరి ఉందో ఆయన మాటల్ని పట్టి అర్థమవుతుందని అకారం రమేష్ అన్నారు. భారత పౌరులు ఏ దేశంలో ఉన్నా గల్లా ఎగరేసి నేను భారతీయుడిని అని చెప్పే స్థాయికి ఎదిగిందని, ప్రపంచ వ్యాప్తంగా భారత జాతి ఆత్మ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తే.., భారతజాతి ఆత్మగౌరాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని విమర్శించారు. ఈ కార్యక్రమానికి మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, వేణు, పోచయ్య యాదవ్, ప్రభు గుప్తా, బీజేపీ ప్రముఖులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో

# సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో



**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రతిష్టాత్మకమైన సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను సెప్టెంబర్ 12 నుంచి సెప్టెంబర్ 16 వరకు హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో ప్రదర్శిస్తున్నారు. రాచకొండ కమిషనరేట్ వయొలెన్స్ కౌన్సెలర్ ప్రేరణ సింహా, డాక్టర్ సుధా జైన్ Ms ఇండియా ఆసియా పసిఫిక్, సోషలైట్ తోపాటు నిర్వాహకులు జీతేందర్ త్యాగి, సోమనాథ్ బౌమిక్‌లతో కలిసి ఈ ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేరణ సింహా మాట్లాడుతూ.. భారతదేశ వస్త్ర వారసత్వం యొక్క సారాంశాన్ని అందంగా నిక్షిప్తం చేసే గ్రాండ్ సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పోలో మన ముందు నిలవడం విశేషం అన్నారు. సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ఒక ప్రదర్శన కంటే ఈ కళారూపాలను సంరక్షించడానికి తమ జీవితాలను అంకితం చేసిన కళాకారుల కృషి మరియు నైపుణ్యాన్ని గౌరవించే వేదిక ఇది అని డా.సుధా జైన్ అన్నారు. అనంతరం నిర్వాహకులు జీతేందర్, సోమనాథ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తొలిసారిగా 100కు పైగా హండ్లూమ్ స్టాల్స్ ఈ ఎక్స్‌పోలో పాల్గొంటున్నాయన్నారు. ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ పర్యావరణ బాధ్యత పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం ప్రారంభించిందన్నారు. చేనేత నేత కార్మికులు సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అయినా వారు పట్టుదలతో పర్యావరణ అనుకూలమైన బట్టలను నేయడం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోలో బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

# అంతరిక్షంలో ఒకేసారి 19 మంది..

**విశ్వంభర, డెస్క్ :** భూమ్మీద వందల కోట్ల మంది ఉన్నా... వారిలో అంతరిక్షంలోకి వెళ్లింది అత్యంత స్వల్పం. అందులోనూ గరిష్ఠంగా ఐదారుగురు వెళ్లి రావడమేగానీ.. ఒకేసారి ఎక్కువ మంది అంతరిక్షంలో ఉన్నది చాలా అరుదు. అలాంటి అత్యంత అరుదైన ఘటన ఇవాళ నమోదైంది. ఈ రోజున ఒకే సమయంలో ఏకంగా 19 మంది అంతరిక్షంలో భూమిని చుట్టేస్తూ ఉండటం గమనార్హం. ఆ పూర్తి వివరాలివీ..

### ఐఎస్ఎస్ లోనే 12 మంది..

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) లో ఇప్పటికే ఏడుగురు పనిచేస్తున్నారు. ఇటీవల అంతరిక్షంలోకి వెళ్లి చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తో కలసి 9 మంది అయ్యారు. బుధవారమే (సెప్టెంబర్ 11న) అంతరిక్ష కేంద్రానికి.. ఒక అమెరికా వ్యోమగామి, ఇద్దరు రష్యా వ్యోమగాములు వెళ్లారు. వీరితో కలిపి ఐఎస్ఎస్ లో ఉన్నవారి సంఖ్య 12కు చేరింది.

### చైనా స్పేస్ స్టేషన్ లో ముగ్గురు

చైనాకు చెందిన టియాంగోంగ్ స్పేస్ స్టేషన్ లో ఆ దేశానికి చెందిన ముగ్గురు వ్యోమగాములు ఉన్నారు. వీరితో కలిపి 15 మంది అయ్యారు.

### స్పేస్ ఎక్స్ ప్రైవేట్ మిషన్తో..

దేశాల అధికారిక ఆస్ట్రోనాట్లు కాకుండా.. స్పేస్ ఎక్స్ సంస్థ ప్రైవేటుగా తీసుకెళ్లిన నలుగురు పర్యాటకులు కూడా గురువారం నాడు స్పేస్ లో కలియదిరిగారు. స్పేస్ ఎక్స్ పోలారిస్ డాన్ మిషన్ లో అంతరిక్షంలోకి వెళ్లిన వారు.. స్పేస్ వాక్ చేసి చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో ఎప్పుడూ ప్రైవేటు వ్యక్తులు స్పేస్ వాక్ చేయలేదు. ఇదే మొదటిసారి. ఈ నలుగురితో కలిసి ఒకే సమయంలో స్పేస్ లో ఉన్నవారి సంఖ్య 19కి చేరింది.

### ఇంతకుముందెప్పుడూ వెళ్లలేదా?

ఇంతకుముందు 2023 మేలో ఒకే సమయంలో 17 మంది స్పేస్ లో ఉన్న ఘటన జరిగింది. అప్పట్లో కూడా ఐఎస్ఎస్ లో, చైనా స్పేస్ స్టేషన్ లో ఉన్నవారితోపాటు వర్జిన్ గెలాక్టిక్, ఆక్సియం స్పేస్ సంస్థలు ఒకే సమయంలో స్పేస్ ప్రయోగాలు చేపట్టడం దానికి కారణమైంది.



# లాలూ ప్రసాద్‌కు అస్వస్థత..



**పట్నా :** బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. లాలూ గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ ముంబయిలోని ఓ ఆసుపత్రిలో చేరారు. యాంజియోప్లాస్టీ చేయించుకోవాలని కార్డియాలజిస్టులు మాజీ సీఎంకు సూచించగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలో గురువారం వైద్యులు యాంజియోప్లాస్టీ చేశారు. లాలూ గత కొంతకాలంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గతంలో ఆయన సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి చేయించుకున్న విషయం తెలిసిందే. ఆయన కుమార్తె కిడ్నీ దానం చేసిన విషయం తెలిసిందే. లాలూ ప్రసాద్ యాదవ్ ల్యాండ్ ఫర్ స్కామ్, దాణా కుంభకోణం కేసుల్లో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఆరోగ్య సమస్యలతో ఆయన నిపుణుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 10న ఆయన ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైద్య పరీక్షల తర్వాత ఒకటి, రెండురోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని ఆసుపత్రివర్గాలు తెలిపాయి. 2014లో లాలూకు ఇదే ఆస్పత్రిలో అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీ జరిగింది. 2018, 2023 అదే ఆసుపత్రిలో పరీక్షల కోసం వచ్చారు. సతోష్ దొరా నేతృత్వంలోని వైద్యబృందం చికిత్స అందిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నవంబర్ 2022లో లాలూ కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు. ఆయనకు కూతురు రోహిణి కిడ్నీదానం చేశారు. రోహిణి సింగపూర్‌లో నివాసం ఉంటున్నారు. చాలాకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో పోరాడుతుండగా.. నిపుణుల సూచన మేరకు కిడ్నీ మార్పిడికి ఆయన అంగీకరించారు. కూతురు రోహిణి కిడ్నీ సరిపోలడంతో సింగపూర్‌లోనే కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు.

# రెండు రోజులకోసారి హైడ్రా విధానం మారకూడదుం

## ఎంపీ ధర్మపురి అర్వింద్

**విశ్వంభర, హైదరాబాద్ :** లౌకిక పార్టీ అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ 'సెక్యులర్ హైడ్రాను' నడిపించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. కబ్జా నిర్మాణాలను ఎంపిక చేసి కూల్చడం మాత్రమేకాకుండా ప్రణాళికాబద్ధంగా నేలమట్టం చేయాలని సూచించారు. రెండు రోజులకోసారి హైడ్రా విధానం మారకూడదని అర్వింద్ హితవు పలికారు. హైడ్రా పాత బస్తీకి వెళ్లడానికి వెనకడుగు వేస్తుందని ఆరోపించారు.

విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్..

అసెంబ్లీలోని బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎల్పీసమావేశం నిర్వహించారు. ఎల్పీనేత మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాజాసింగ్ మినహా బీజేపీ ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పది అంశాలపై చర్చించినట్లు పార్టీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి : రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఈ నెల 20న 'రైతు దీక్ష' చేయాలని నిర్ణయించినట్లు మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. వరద ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో 'శ్వేతపత్రం' విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా కేంద్రాన్ని నిందించడం సబబు కాదని హితవు పలికారు.

వలసదారుడు అరికెపూడి గాంధీని నియమించారు...

ఎమ్మెల్యేల అనర్హత అంశంపై ముఖ్యమంత్రి, మంత్రులు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని బీజేపీ నేతలు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల అనర్హతపై ప్రభుత్వం ఉద్దేశమేంటో స్పష్టం చేయాలన్నారు. వక్ఫ్ బోర్డు అంశంపై ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షం ముగ్గురి పేర్లు పంపించినప్పటికీ వలసదారుడు అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని దుయ్యబట్టారు.

LIONS INTERNATIONAL
DISTRICT 320 A 2024-25
yours gracious presence is solicited at the
Teachers Honouring Programme
ACHARYA DEVO BHAVA
on saturday, the 14th September 2024, 9.30 am onwards,
at PBR Convention hall, Bandlaguda Road, Nagole, Hyderabad.
Chief Guest
Lion Dr. D. Koteswara Rao pmjf
District Governor
Vishista Athiti
Acharya Kasireddy Venkat Reddy
Former Telugu HOD of Osmania University
Guest of Honour
Lion Dr. G. Mahendra Kumar Reddy pmjf
First Vice District Governor
Guest of Honour
Lion Suresh Jagnani pmjf
Second Vice District Governor
Grace the occasion
Lion Ch. V. Satyanarayana Rao mjf
District Cabinet Secretary
Grace the Occasion
Lion S. Channa Reddy pmjf
District Cabinet Treasurer
Presiding Officer
Lion Gurram Pandaiah mjf
District Coordinator - Teachers Honouring
Event Chairperson
Lion D. Sharat Chandra Babu mjf
Event Co-Chairpersons
Lion Kalva Ram Reddy
Lion MVS Rangaiah mjf
Masters of Ceremony
Lion PV Sai mjf & Lion K. Shobhavathy pmjf
DEDICATION - KINDNESS - RESPONSIBILITY

వైశ్య వికాస వేదిక
Values Vision Victory
TEACHER'S DAY
సెప్టెంబర్ - 5
సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం
పురస్కరించుకొని గత 5 సం॥లుగా వైశ్య వికాస వేదిక ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న
SEPTEMBER 15
తెలంగాణ వైశ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు
గురుపూజోత్సవ కార్యక్రమం
15, సెప్టెంబర్, 2024 ఆదివారం రోజున జరుపుతున్నాము.
శాసన మండలి సభ్యులు ప్రొ. ఎం. కోదండరాం గారి ఆతిధ్యంలో
లక్ష్మీ కన్వెన్షన్ హాల్, మందమల్లమ్మ క్రాస్ రోడ్స్,
కర్మాన్‌ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర, హైదరాబాద్
నందు వైభవంగా నిర్వహించనున్నాము. కావున దరఖాస్తు
చేసుకున్న ఉపాధ్యాయులు అంతా పాల్గొని కార్యక్రమాన్ని
విజయవంతం చేయవలసిందిగా మా మనవి.
SCAN FOR LOCATION
ఆహ్వానించువారు
వైశ్య వికాస వేదిక ట్రస్ట్ సభ్యులు
డా॥ కాచం సత్యనారాయణ గుప్త
M.A,MSW,PGDCJ,LLB
ఫౌండర్ చైర్మన్ - వైశ్య వికాస వేదిక
Cell: 9441222429
మరిన్ని వివరాలకు:
కాచం సాయి - 8885402108, నంగునూరి రమేష్ - 9866012985



# మనసు కదిలించిన మన సుకవి... ఆత్రేయ

## నేడు ఆయన వర్ధంతి

1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగయుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యానంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్దానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలి పోయారు.

ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలున్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణరస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేకపోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంటపడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది.

'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టుకోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేందుకు క్యూ కట్టారు. 'అర్ధాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శేశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్దబంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...', 'స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్ధవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు.

రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్తానో ఎందరికి తెలుసు అనేవారు.

తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటలతోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది.

మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు
ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో...
పదహారేల్లకు...నీలో నాలో
బలే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి.

కృష్ణ, శారదలు నటించిన "ఇంద్రధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతనొకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు.

ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.



-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### ఆరోగ్యకరమైన జీవనశైలితో

# మానసిక ఒత్తిడి దూరం

**ఒత్తిడికి గురి చేసే మనస్సే.. తగ్గించే ఆయుధం కూడా..**

**ఓదార్పుతో మానసిక ప్రశాంతత**



నేటి వేగవంతమైన జీవనంలో పాఠశాలకు వెళ్లే చిన్నారి విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురౌతున్నారు. వీటి నుంచి బయట పడే మార్గం తెలియక అవస్థలు పడుతున్నారు. కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల మరణం, ఆర్థిక సమస్యలు, పరీక్షల్లో తప్పడం, ప్రేమ విఫలం, నిరుద్యోగం, పెళ్లి కాకపోవడం, నమ్మి మోసపోవడం, సొంత ఇంటి నిర్మాణం, కుమార్తెల పెళ్ళిళ్లు, వ్యాపారంలో నష్టాలు, శారీరక అనారోగ్యం... ఇలా పలు కారణాలతో ప్రజలు మానసిక ఒత్తిళ్ల బారిన పడుతున్నారు. వంశపారంపర్యంగా మానసిక జబ్బులకు లోనయ్యే అవకాశాలూ ఉన్నాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బతిని ఓదార్చే పెద్ద దిక్కు లేక నేడు చిన్న సమస్యలకే యువత ఆత్మన్యూనతతో మానసిక సమస్యలకు గురౌతున్నారు. మానసిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తుల్లో కోపం, చిరాకు, భయం, దిగులు, నిద్రలేమి ఉంటాయి. వీటికి తగిన చికిత్సలు పొందకుంటే క్రమేపీ శారీరక రుగ్మతలుగా మారతాయి.

సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల, మానసిక వ్యాధుల పట్ల తగినంత అవగాహన లేదని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంట్లో మానసిక జబ్బుతో ఉన్న రోగి ఉంటే దానిని సరిగా గుర్తించకుండా గాలి సోకిందని, చేతబడి చేశారని నమ్మి బాధితులను గుళ్లు, గోపురాలు చుట్టూ తిప్పుతూ జబ్బును నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో సగటున 10 శాతం మంది, ప్రసవం తరువాత 13 శాతం మహిళలు డిప్రెషన్‌కు గురవుతున్నారు. వర్ధమాన దేశాల్లో ఈ శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. వర్ధమాన దేశాలకు చెందిన 15 శాతం గర్భిణులు, ప్రసవం తరువాత 19.8 శాతం మంది మహిళలు డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు తేలింది. పిల్లలు కూడా డిప్రెషన్‌తో బాధ పడుతున్నారని, భారత్‌లో 0.3 నుంచి 1.2 శాతం మంది చిన్నారులు డిప్రెషన్‌తో బాధ పడుతున్నారని, సకాలంలో వారికి మానసిక వైద్యం అందకపోతే అది వారి మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్' 2016లో భారతదేశంలోని 12 రాష్ట్రాల్లో చేసిన సర్వేలో అనేక ఆందోళనకర అంశాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే ప్రకారం 2.7 శాతం ప్రజలు డిప్రెషన్ వంటి మానసిక సమస్యలతో సతమత మవుతున్నారు. మన దేశంలో 15 కోట్ల మందికి మానసిక సమస్యల నుంచి ఉపశమనం కోసం సత్వర వైద్య సహాయం అవసరమనీ ఈ సర్వే తేల్చింది. సైన్స్ జర్నల్ లాన్సెట్‌లో 2016లో ప్రచురితమైన ఒక నివేదిక.. దేశంలో మానసిక వైద్య సహాయం అవసరమైన ప్రతి 10 మందిలో కేవలం ఒక్కరే అలాంటి సేవలు పొందగలుగు తున్నారని చెప్పింది.

మరోవైపు భారత్‌లో ఏటా మానసిక సమస్యలతో సతమత మవుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇది ఇలాగే కొనసాగితే పదేళ్ల తరువాత ప్రపంచంలో మానసిక సమస్యల బారినపడిన వారిలో మూడింట ఒక వంతు భారతీయులే ఉండొచ్చని ఆ నివేదిక అంచనా వేసింది. దిల్లీకి చెదిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్లీడ్ సైన్సెస్(ఐహెచ్‌బీఏఎస్) డైరెక్టర్, గత నలభయ్యేళ్లుగా సైకియాట్రిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నిమిష్ దేసాయ్ ''కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భారత్‌లో పాశ్చ్యాత్తీకరణ శరవేగంగా జరుగు తుండడంతో కొత్త సాంకేతికతల ఆవిర్భావం కూడా ఒత్తిళ్లకు కారణం కావొచ్చు. అందుకే సరైన అభివృద్ధి కావాలా? సరైన మానసిక ఆరోగ్యం కావాలా అన్న ప్రశ్న ఉదయిస్తుందన్నారు. మానసికంగానూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఇప్పుడు చాలామంది గుర్తించారని వైద్యులు చెబుతున్నారు. అయితే, ఇప్పటికీ సమాజంలో చాలామంది మానసిక సమస్యలకు గురవడాన్ని, దాన్నుంచి బయట పడేందుకు చికిత్స తీసుకోవడాన్ని తప్పు పనిగానే భావిస్తున్నారని, బయటకు చెప్పుకోవడం లేదనీ వైద్యులు చెబుతున్నారు. టీనేజర్లు, యువతను డిప్రెషన్‌లోకి నెడుతున్న కారణాల్లో సోషల్ మీడియా కూడా ఒకటని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. పిల్లలలో కూడా సోషల్ మీడియాలో స్టేటస్ అప్‌డేట్ చేయడం వంటి విషయాల నుంచి అనేక అంశాలు ఒత్తిడి పెంచు తున్నాయి. దేశంలో మానసిక సమస్యలు ఓ వైపు పెరిగిపోతుంటే మానసిక వైద్య నిపుణుల కొరత కూడా అంతకుమించి పెరుగుతోంది. అమెరికాలో సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌లు 60 వేల నుంచి 70 వేల మంది ఉండగా భారత్‌లో వారి సంఖ్య 10 వేల లోపే. ప్రస్తుతమున్న అవసరాల పరంగా చూసుకున్నా దేశంలో కనీసం మరో 15 వేల మంది మానసిక వైద్య నిపుణుల అవసరం ఉంది. మానసిక ఒత్తిడిలో ఉన్న వారికి తగిన చేయూతనిచ్చి ఓదార్పు మాటలు చెప్పడం చాలా ముఖ్యం. తగిన ఓదార్పుతో బాధితులు భవిష్యత్తులో డిప్రెషన, ఇతర మానసిక సమస్యలకు గురి కాకుండా రక్షించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇలా ఓదార్పు నిచ్చే వ్యక్తులు సైకియాట్రిస్టులు కానక్కర్లేదనీ, సొంత కుటుంబ సభ్యులు లేదా మిత్రులు కావచ్చనీ సూచించింది. సైకాలజిస్టులతో పాటు ఆసక్తి ఉన్న సైన్స్ గ్రాడ్యుయేట్లకు తగిన శిక్షణ ఇచ్చి వీరిని మానసిక ఒత్తిడి తగ్గించే విధంగా ప్రథమ చికిత్సలు (కౌన్సెలింగ్) ఇచ్చే నిపుణులుగా వినియోగించు కోవాలని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. మానసిక ఒత్తిడికి గురి చేసే మనస్సే...మానసిక ఒత్తిడిని తగ్గించే ఆయుధంగా కూడా ఉపయోగ పడుతుంది. ఒత్తిడిని పెంచే ఆలోచనలకు స్వస్తి చెప్పి.. మనస్సును ఆహ్లాదపరిచే ఆలోచనలకు రూపకల్పన చేయాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. చక్కటి సెలయేరు, పక్షుల కిలకిల రావాలు, సుందర మైన దృశ్యాలను, పచ్చిక బయళ్లను, రంగుల పక్షులను ఊహించుకుంటే మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెబుతున్నారు. ఇదే రీతిలో యోగా, ధ్యానం, సంగీతం, రిలాక్సేషన్ వంటివి కూడా దీనికి బాగా ఉపయోగ పడతాయి. ఒత్తిడిని తగ్గించే మరో మార్గం ఏదో ఒక హాబీని అలవర్చు కోవడం. ప్రతి రోజూ నిర్ణీత సమయంలో వాకింగ్ చేయడం, ఈత కొట్టడం, సైక్లింగ్ చేయడం, చిత్రలేఖనం, చక్కటి సంగీతం వినడం ఎలా ఏదో ఒకటి ఎంచుకోవాలి. పెద్దవారైతే దైవ పూజలో, పుస్తక పఠనంలో గడపవచ్చు. ఒత్తిడిలో ఉన్నప్పుడు, కూర్చువాలి లేదా నిశ్శబ్దమైన, సౌకర్యవంతమైన ప్రదేశంలో పడుకోవాలి. కళ్లను మూసివేసి, ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటూ 5 అంకెలు, ఆపై శ్వాస వదులుతూ 5 అంకెలు లెక్కపెట్టాలి. రిలాక్స్ అయ్యేంతవరకు 5 లేదా 6 సార్లు పై పద్ధతిని పునరావృతం చేయాలి. అప్పుడు ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి అనేది జీవితంలో ఒక తప్పించలేని భాగం, తగ్గించేందుకు కృషి చేయాలి.ఆరోగ్యకరమైన జీవనశైలితో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# డబ్బే ముద్దు.. పిల్లలు వద్దు..

## డబుల్ ఇన్కమ్... నో కిడ్స్ ఫ్యామిలీ ప్లానింగ్

## భారత్‌లో ఓ కొత్త ఒరవడి మొదలయ్యింది

ప్రపంచంలో ఎన్నో దేశాలు, విభిన్న జాతులు, వర్ణాలు సంస్కృతి, సంప్రదాయాలకు ఆయా దేశాలలో ఆచార వ్యవహారాలను పాటిస్తూ వారి దేశాల గొప్పతనం చాటుకుంటున్నాయి. వాటితో పాటు మారుతున్న పరిస్థితులకు మనిషి ఆలోచనలకు పూర్తిగా విరుద్ధమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. రోజు రోజుకి ఎన్నో విపత్కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. భారత్‌లో కూడా అలాంటి పాశ్చాత్య సంస్కృతి మొదలైంది. డబుల్ ఇన్కమ్... నో కిడ్స్ ఫ్యామిలీ ప్లానింగ్ మన దేశంలో ఓ కొత్త ఒరవడి మొదలయ్యింది. నవ దంపతులు రెట్టింపు ఆదాయంపైనే దృష్టి పెడుతున్నారు. పిల్లలు మాత్రం వద్దు అనుకుంటున్నారు. రాహుల్ మంచి జీతంతో స్థిరపడ్డాడు. పెళ్లి చేసుకోవడానికి చాలా సంబంధాలు చూసి, ఒకమ్మాయిని ఇష్టపడ్డాడు. ఆ అమ్మాయి మాత్రం 'నేను పిల్లలను కనాలనుకోవడం లేదు' అని కచ్చితంగా చెప్పేసింది. ఎంత నచ్చజెప్పినా పెళ్లి క్యాన్సిల్ చేస్తానంది కానీ, మాట మార్చుకోనంది. స్నిగ్ధ, కిరణ్ లు పెళ్లి తర్వాత మూడేళ్ల వరకు పిల్లలు వద్దనుకున్నారు. ఆ తర్వాత అసలు పిల్లలే వద్దు అనే ఆలోచనకు వచ్చేశారు. పెద్దవాళ్లు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తే తమ ఉద్యోగాలు మరో స్టేటికి ట్రాన్స్ఫర్ చేయించుకొని వెళ్లిపోయారు.'ఇది ఒకరో ఇద్దరిదో సమస్య కాదు. మేం డబుల్ ఇన్కమ్ నో కిడ్స్ దంపతులను ప్రపంచవ్యాప్తంగా ఎక్కడెక్కడున్నారో కనుక్కుంటున్నాం' అని తేల్చింది ప్రముఖ లాన్సెట్ అధ్యయనం. రానున్న రోజుల్లో ఇది తీవ్రమైన ఆర్థిక, సామాజిక అంశాలపై పెనుభారంగా పరిణమించనుందని స్పష్టం చేసింది.

పెళ్ళికి ముందు యువతీయువకు బాగా చదువుకొని, మంచి ఉద్యోగం సంపాదించి వాళ్ళ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తూ ఎవరికీ వారు జీవిస్తుంటారు. కానీ ఒక వయసుకు వచ్చాక కుటుంబ పరిస్థితులు కానీ,పెద్దవాళ్ళ నిర్ణయంతో కానీ , వ్యక్తిగత అభిప్రాయలు కలిసి ఒక ఆడ,మగ పెళ్లి చేసుకుంటారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో కానీ అర్బన్ ప్రాంతాలలో కొంతమంది జంటలు పెళ్లి అవ్వగానే పిల్లలు కనడం వారిబాగోగులు చూసుకుంటూ జీవనం కొనసాగిస్తారు. మరికొంతమంది పెళ్లి అయిన ఒక నాలుగైదు సంవత్సరాలు ఆనందించి కోసం కానీ లైఫ్‌లో సెటిల్ కోసమో.. మరే ఇతర విషయాల పట్ల కొంత కాలం సమయం ఆ తరువాత పిల్లలుకని వారి దాంపత్య జీవితాన్ని ఆనందంగా గడుపుతుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రపంచ దేశాలలో యువత విభిన్నమైన రీతిలో ఆలోచనలు చేస్తూ ఉన్నారు. బాల్యం , విద్యార్థి , కళాశాల , ఉద్యోగం , సెటిల్మెంట్ దశలలో వారి ఆలోచనలకు వారు దగ్గరవుతూ మనిషి జీవితం , జీవనోపాధి , బాధ్యత , బంధాలను విస్మరిస్తూ బ్రతికేస్తున్నారు. మూలాలను మరిచి ఇష్టానురీతిన బ్రతికే ఆలోచన నేటి యువతలో ఎక్కువగా ఉంటుంది. ఇద్దరం సంపాదిద్దాం.. కానీ పిల్లలు వద్దు అనే కాన్సెప్ట్ తో పాశ్చాత్య సంస్కృతిని భారతీయులు మొగ్గుచూపుతున్నారు. . పాశ్చాత్య దేశాలలో సాదారణముగా అయిపోయిన ఈరకమైన డిరక్స్ విధానం అన్ని దేశాల్లోకి పాకిపోతుంది. చాలావరకు పెళ్ళైన జంటలు కానీ , పెళ్లి చేసుకోవాలనుకునే వాళ్ళు ఇప్పుడు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం పెద్ద చర్చనీయంశంగా మారింది. అమెరికా , యూరోప్ ,రష్యా , చైనా , ఆస్ట్రేలియా ప్రాంతాలలో విస్తీరించిపోయిన ఈ సంస్కృతి నేడు భారత్ లో కూడా ఎక్కువైందని నివేదికలు చెబుతున్నారు. డిరక్స్''అనేది ''రెట్టింపు ఆదాయం- ఇద్దరి ఆదాయం, పిల్లలు వద్దు, అవసరం కాదు ''లేదా ''ద్వంద్వ ఆదాయం, పిల్లలు లేరు, వద్దు ''అనే సంక్షిప్త రూపంలో చెప్పుకోవచ్చు.

ఇది స్వచ్ఛందంగా సంతానం లేని జంటలను సూచిస్తుంది . ఇద్దరు భాగస్వాములు ఆదాయాన్ని పొందుతున్నప్పుడు పిల్లలు లేని జంట కలిసి జీవించడాన్నిగురించి ఇది తెలియజేస్తుంది. వారి రెండు వేతనాలు ఒకే ఇంటికి వస్తున్నందున, వారు కలిసి జీవించే మరియు వారి పిల్లలను పెంచడానికి వారి డబ్బు ఖర్చు చేసే జంటల కంటే ఆర్థికంగా మరింత సౌకర్యవంతంగా జీవించగలగాలని నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ పదం 1980లలో యుప్పీ సంస్కృతి ద్వారా వచ్చింది. ఈ గొప్ప మాంద్యం వల్ల ఈ సామాజిక ధోరణిని పటిష్టం చేయబడిరది, ఎందుకంటే ఎక్కువ మంది జంటలు కలిగి ఉండకూడదని ఎంచుకుంటున్నారు.

ఇప్పుడిప్పుడే పాకిపోతున్న డిరక్ మరి ఇలాంటి సంస్కృతి పట్ల భారతీయ యువత పై ఏ విధంగా ప్రభావం చూపనుంది. సంస్కృతి, సంప్రదాయాలకు పేరు పెట్టింది మన భారత దేశం. మరి ఇలాంటి పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతారా అనేది రానున్న రోజుల్లో చూడాల్సిందే..





- ఏలే మహేష్ నేత
సీనియర్ జర్నలిస్ట్,
V3 న్యూస్ ఛానల్,
విశ్వంభర దిన పత్రిక
సెల్ .9705646377

## వ్యాసాలు, కవితలకు ఆహ్వానం

**విశ్వంభర ఎడిటోరియల్ పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను, కవితలను ఆహ్వానిస్తున్నాం. ఈ కింది చిరునామాకు పోస్టులో లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించగలరు. మీ వ్యాసం 1000 పదాలకు మించకుండా ఉండాలి. తెలుగు యునీకోడ్‌లో టైప్ చేసి పంపిన వాటికి ప్రాధాన్యం ఉంటుంది. రచయితలు విశ్వంభరకు మాత్రమే పంపుతున్నామని హామీపత్రం జత చేయాలి.**

**చిరునామా:**
V3 న్యూస్, విశ్వంభర తెలుగు దినప్రతిక కార్యాలయం, ప్లాట్ నంబర్ 204, రెండో అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నంబర్ 1560 ఎదురుగా, చైతన్యపురి ఎక్స్ రోడ్డు, హైదరాబాద్-500060
ఈ-మెయిల్: editpagevishwambhara@gmail.com
ఇతర వివరాలకు సెల్ నం: 9441222429 సంప్రదించగలరు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యత

**విశ్వంభర, ఎల్బీనగం:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ (జిఇబిఏ)టీ.నర్సింహరావు(టిఎన్ఆర్) అన్నారు. గురువారం ఆర్కేపురంలోని అష్టలక్ష్మి దేవాలయము ప్రాంగణం నుండి నిత్యవసర వస్తువులను తీసుకువెళ్లే డీసీఎం వాహనంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ నుండి దాదాపు రూ.20 లక్షల విలువచేసే నిత్యవసర వస్తువులు, బట్టలు, చిన్నారులకు ఆట వస్తువులను వరద బాధిత ప్రాంతాలకు అందించేందుకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వెయ్యికిట్లను వరంగల్ లోని ములుగు, ఖమ్మం, నల్గొండ లోని ప్రాంతాలలోని బాధితులకు అందిస్తామని తెలిపారు. సమస్యల్లో ఉన్నవారికి తమ సంస్థ ద్వారా అండగా ఉండేందుకు ఎప్పుడు ముందుంటామన్నారు. గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మారం సతీష్, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ కిరణ్, పాండురంగారెడ్డి సత్యనారాయణరెడ్డి సుధాకర్ విక్రంరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి రవీంద్ర కుమార్, ట్రెజరర్ ఉపేందర్, క్రేడాయి ఈ సి మెంబర్మురిశెట్టి శ్రీనివాస్, యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి



మేఘన,ట్రెజరర్ అక్షయ్,ఉపాధ్యక్షులురతన్,వాసు,అభినవ్, మహేష్, సభ్యులు బద్రీనాథ్ ,రోహిల్, గౌరిశెట్టి శ్రీనివాస్, అంజయ్య, జగన్, సామాజిక సేవకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బోయవాడలో మట్టి గణపతికి విశేష ఆదరణ

**విశ్వంభర, మెట్‌పల్లి:** బోయవాడకు చెందిన ఉడుత అజయ్, ఉడుత ప్రశాంత్ బ్రదర్స్ సిద్ధి వినాయక అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉడుత అజయ్, ఉడుత ప్రశాంత్ సోదరులు అయోధ్య రామ మందిరం లో నెలకొల్పిన బాల రాముని రూపములో మట్టి వినాయక విగ్రహాన్ని



సొంతంగా తయారుచేసి ప్రజల ఆదరణ విశేషంగా పొందుతున్నారు. గత 14 సంవత్సరాల క్రితం వరకు మామూలు విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించే వారు 14 సంవత్సరాల నుండి పర్యావరణానికి హాని కలగని విధముగా ప్రతి సంవత్సరం మట్టితో స్వయంగా తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టిస్తూ వచ్చారు. నూతనంగా అయోధ్య రామ మందిరంలో గల విగ్రహ రూపం లో మట్టి వినాయకుని ప్రతిమను తయారుచేసి మెట్ పల్లి ప్రజల మన్ననలను పొందుతున్నారు.

## గృహలక్ష్మి పథకం అమలు చేయండి

**విశ్వంభర, మహబూబాబాద్ :** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేసిన కాలనీలకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని ఎలక్ట్రిసిటీ డి.ఇ.ఈ.కి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 10 సం.రాలకు పైగా నివాసముంటున్న బాబు



జగ్జీవన్ రామ్ కాలనీ, కేటీఆర్ కాలనీ, మంద కొమరమ్మ కాలనీ, గుగ్గిళ్ళ ఎల్లమ్మ కాలనీ, దర్శారపు కనకయ్య నగర్ కాలనీలకు గృహలక్ష్మి పథకం ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య మరియు వారి బృందం స్థానిక ఎలక్ట్రిసిటీ డి. ఇ. ఈ.విజయ్ కుమార్కు వినతి పత్రం అందించారు. నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహాజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రాధ, మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, జగ్జీవన్ రామ్ కాలనీ అధ్యక్షులుముప్పు గుట్టయ్య, కందిపాటి విక్టరీ, దేవి ఉపేందర్, మిడతపల్లి క్రాంతి పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన టీపీసీసీ అధ్యక్షుడు

**విశ్వంభర,న్యూఢిల్లీ :** తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించారు. భువనగిరి పార్లమెంట్



సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు సి.రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు

**విశ్వంభర,మెట్‌పల్లి:** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా పంచదార అభిషేకం చేయడం అలాగే సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా చిన్నారి జొన్నల హన్సిక భరత నాట్యం పలువురిని ఆకట్టుకుంది. జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య



సంఘ అధ్యక్షులు మైలారపు లింబాద్రి, మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాంబాబు, చిన్నారి జొన్నల హన్సికను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ ఆర్యవైశ్య బంధువులు ప్రతిరోజు ఉదయము సాయంకాలము పూజలలో పాల్గొంటూ భక్తిశ్రద్ధలతో భజనలు , సాంస్కృతిక ప్రదర్శనల లో పాల్గొంటూ భగవంతుని సేవలో ధన్యులవుతున్నారని ఆర్యవైశ్య కుల బంధువులను కొనియాడారు. కార్యక్రమంలో చాద చందు, పుల్లూరి రాజేశ్వర్రావు, సవి గార్డెన్ అధ్యక్షులు చాద సురేష్ , దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్,చిట్టి మిల్ల శ్రీనివాస్,బందారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కేంద్రంలోని వరద బాధిత 25 కార్మిక కుటుంబాలకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం బియ్యంతో పాటు 9 రకాల సరుకులు పంపిణీ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ గారు,



సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, గ్యారే కోటేశ్వరరావు, కాంపెల్లి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎం.పాపారావు, బాధిత కార్మిక కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాల కొరకు తెలంగాణ జన సమితిలో చేరండి

**విశ్వంభర, చివ్వేంల:** ప్రజాస్వామిక రాజకీయాల కొరకు, సామాజిక న్యాయం సాధన కొరకు తెలంగాణ జనసమితిపార్టీ లోచేరాలని తెలంగాణ జన సమితి చివ్వేంల మండల అధ్యక్షులు సుమన్ నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కోదండరాం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ధర్మార్జున్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో తెలంగాణ జనసమితి పార్టీ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాజకీయాలంటే కేవలం డబ్బున్న వర్గాలకే అనే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఈ పరిస్థితి మారాలంటే అందరం సమిష్టిగా ప్రజా రాజకీయాల కోసం కృషి చేయాలని కోరారు. మండలంలో అత్యధికంగా తెలంగాణజన సమితి పార్టీలో చేరి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదావత్ మల్సూర్ నాయక్, బల్లుం గోపి, భానోత్ సైదా, లింగా తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడికి 108 రకాల ప్రసాదాల నైవేద్యం

**విశ్వంభర, భూపాలపల్లి:** గణపతి నవరాత్రులు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. హిందూ సనాతన ధర్మంలో వినాయకుడునీ ఉండ్రాళ్ళ ప్రియుదని, నైవేద్య ప్రియుదని చెబుతూ ఉంటారు. అందుకే ఏడాదికి ఓసారి వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారికి ప్రసాదానికి ఏలోటూ లేకుండా చూసుకుంటారు భక్తులు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్ళ పాయసంతో పాటు వివిధ రకాలైన ఫలాలు సమర్పించి ఆరాధిస్తారు. 108



రకాల వంటకాలను ప్రసాదంగా సమర్పించటం వినాయకుడికి ఎలా ఉందో తెలియదు గానీ అన్నీ రకాల వంటకాలను చూసిన వారిలో నోరూరకుండా ఉన్నవారు లేరు అంటే మాత్రం అతిశయోక్తి కాదు.కానీ ఇలా వినాయకుడికి రుచికరమైన 108 వంటకాలను ప్రసాదాలుగా సమర్పించి చూసేవారందరిని అబ్బురపరిచి ఔరా అనిపించారు. హన్మకొండ జిల్లా గోపాలపూర్ విజయ కనక దుర్గా కాలనీ వాసులు గణేష్ ఉత్సవాల్లో భాగంగా వినాయకుడికి ప్రసాదాలతో ముంచెత్తారు... ఒకటి కాదు రెండు కాదు ఏకంగా గులాబ్ జాములు, జాంగ్రీలు, బాదుషాలు , పంచదార చిలకలు, బూరెలు, అరిసెలు, పాల కోవాలు, కారపు బూందీ, మురుకులు,చేగోడీలు, పులిహోర, దద్దోజనం ఇలా చెబుతూ పోతే ఒకటారెండా నోరూరించే అనేక రకాల స్వీట్లు మరియు108రకాల ప్రసాదాలను సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు...ప్రసాదాలు సమర్పించటంతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక సామూహిక పూజలు చేశారు.

## కామారెడ్డిలో రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం

**విశ్వంభర, కామారెడ్డి:** కామారెడ్డి పట్టణ పరిధిలో అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ భారతదేశం ప్రజాస్వామ్య విలువలను మంటదొక్కే విధంగా భారత దేశ ప్రజలపై అవమానపరిచే విధంగా మాట్లాడడం పై కామారెడ్డి బస్టాండ్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. బిజెపి మున్సిపల్ ఫోర్ లీడర్ శ్రీకాంత్ గుప్తా, పట్టణ పట్టణ అధ్యక్షులు భరత్ ఆధ్వ



ర్యంలో దాదాపు 200 మంది కార్యకర్తలతో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి మతిభ్రమించిందని ప్రధాని కాలేదని అక్కసుతో భారతదేశంపై విషం చిమ్ముతున్నారని భారతదేశ చరిత్రను కొనియాడాల తప్ప ఒక ప్రతిపక్ష నేతగా రాహుల్ అబద్దాలు ఆడుతున్నాడని భారతదేశపు భాగాన్ని చైనా ఆక్రమించిందని అమెరికా వెళ్లి భారతదేశ వ్యతిరేక శక్తులతో సమావేశరం ఏర్పాటు చేయడం ఖండిస్తూ రాహుల్ గాంధీ ప్రతిపక్ష పదవికి వెంటనే రాజనామా చేయాలని చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ఆక్రమణ నిర్మాణాలు తొలగించాలి

**విశ్వంభర, షాద్ నగర్ :** మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఈశ్వర్ కాలనీ నుండి డాక్టర్స్ కాలనీకి వెళ్లే రోడ్డును కొందరు ఆక్రమించి తమ తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి 13 నుంచి 14 ఫీట్ల షెడ్డులు వేసి రోడ్డును ఆక్రమించారు. కాలనీ వాసుల రాకపోకలకు తీవ్రఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. షెడ్లు వేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న



ఎన్నిసార్లు స్థానిక కౌన్సిలర్‌కు చర్యలు తీసుకోమని విన్నవించిన కాలనీ వాసులకు ఫలితం లేకుండా పోయిందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వక కంప్లైంట్ చేసినా కూడా మున్సిపల్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని రోడ్డును ఆక్రమించి వేసిన షెడ్లను తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేయాలనికాలనీ వాసులు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**విశ్వంభర, షాద్ నగర్:** షాద్ నగర్ మున్సిపాలిటీ లోని 10 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం మాసం

విశ్వంభర, షాద్ నగర్ నియోజకవర్గం : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం(పోషకాహార మాసం) కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజ రమణ, ఐసిడిఎస్ ఆఫీసర్ నాగమణి, డిప్యూటీ డిఎంహెచ్వో విజయ లక్ష్మి, డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన

**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ సాధారణ నిధులతో పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ డాక్టర్ ప్రకాష్ రావు నగర్ రోడ్డు నెంబర్4లో ఐదు లక్షల రూపాయల తో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లుకు గురువారం పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, స్థానిక ఆరో వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి,



వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఏఈ మైపాల్,మిత్ర కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు నల్లూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రమణ, కృష్ణారావు, ప్రకాష్ రావు, ప్రభా కర్ బత్తుల, ఆంజనేయులు లక్ష్మారెడ్డి మైపాల్ రాజు గౌడ్, డేవిడ్ సన్, చందు గౌడ్, కాలనీవా సులు పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

**విశ్వంభర,ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్ అల్కాపూరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతిపూజలో పాల్గొనీ అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప



భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకమధురఉపేందర్ రెడ్డి. సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని, అన్నదానం మహాదానమని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్ట హరినాథ్ రెడ్డి, బండి మధుసూదన్‌రావు, పగడాలశ్రీశైలం, భూపాల్ రెడ్డి, తిలక్, కృష్ణ, నగేష్, జావేద్, శ్రీకాంత్, కిట్టు, సంతోష్, కోటయ్య, లక్ష్మణ్, సాయి, మున్న, అనిల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలో కార్పొరేటర్లు

**విశ్వంభర, చైతన్యపురి:** గడ్డి అన్నారం డివిజన్ వివేకానంద నగర్ యూత్అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి ఉత్సవాల్లో గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దంప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకులశ్రీవాణి అంజన్‌లు హాజరై ప్రత్యేక పూజలు



నిర్వహించారు. వివేకానంద నగర్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్, కంటెస్టెంట్ కార్పొరేటర్ మద్దెల సునీల్ బాబు వారికి శాలువా కప్పి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, ఐలేష్ యాదవ్, వర్షిత్, దిలీప్ ,దింపు, వై మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50,116 లడ్డు దక్కించుకున్న సుబ్బారావు గుప్తా

**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణం బిఆర్ఎస్ పార్టీ మాజీ కోశాధికారి దేవకి వెంకట పెద్ద సుబ్బారావు గుప్త (డివిపి) సంతోష్‌నగర్‌లోని మూన్‌లైట్ అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ లడ్డు పాటలో రూ .50,116 దక్కించుకున్నాడు.



విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్అధ్యక్షుడు సైది రెడ్డి, చారుగొండ్ల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, గాంధీ, శ్రీనివాస్, దేవకి సాయి కిరణ్ గుప్త,దేవకి పద్మ,శ్వేత, ఝాన్సీ, కల్యాణి, సంధ్య, లక్ష్మీ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**విశ్వంభర, ఎల్బీనగర్:** ఏకదంతుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మహాగణపతి 37వ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్ర



మానికి ముఖ్య అతిథిలుగా డీసీపీ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్ రెడ్డి, అష్టలక్ష్మి దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్ గుప్తా, దేవాలయ ప్రధాన కార్యదర్శి జగన్, దామోదర్, గౌరిశెట్టి అరుణ్, కమిటీ సభ్యులు శంకర్, సుదర్శన్, శ్రీధర్, మాలే అనిల్, వెంకటేశ్వర్లు, గ్రంధి రమేష్, గందే శ్రీకాంత్, డా!!. రాంకిషన్, శుభకర్, కృష్ణ మూర్తి, లక్ష్మయ్య, మంచుకొండ శ్రీనివాస్, సుబ్బారావు, జగిని శ్రీనివాస్, మేఘమాల, సుజాత, లక్ష్మీ, భ్రమరాంబా, లావణ్య, అరుణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వంకు క్రీడలు దోహద పడతాయి

**విశ్వంభర,నాగోల్:** శారీరక దృఢత్వంతో క్రీడలు ఎంతో దోహదపడతాయని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పలశ్రీనివాస్ గుప్తా, హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యలు అన్నారు. గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాగోల్ జిల్లా పరిషథ్ఉన్నత



పాఠశాల లో నిర్వహించిన ఉప్పల్ జోనల్ లెవల్ కబడ్డీ పోటీలను కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషితోనే తాము ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. ఉన్నతంగా ఎదిగిన విద్యార్థులు అనంతరం సమాజానికి సేవచేయాలని అన్నారు. అన్ని రకాల క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి క్రీడా పాలసీ తెస్తున్నారని అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కంధికంటి కన్నా గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ లు మాట్లాడుతూ నాగోల్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లో తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ రామారావు, హెడ్మాస్టర్ లక్ష్మీ దేవి, శ్రీనివాస్ రెడ్డి, పల్లే లింగం , సిద్ది రమేష్, ఉమామహేశ్వర్ గుప్త పాల్గొన్నారు.

## ప్రతిరోజు పూజా కార్యక్రమాలు, అన్నదానం

**విశ్వంబర. ఎల్బీనగర్:** కొత్తపేట లోని పివిటి మార్కెట్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా 6వరోజు జేల్లా నరసింహ, పుష్ప కుటుంబసభ్యులు పాలొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత 20 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం, పూజా కార్యక్రమాలు ,అన్నదానం, గణ పతి హెూమం, సంస్కృతిక ,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.





విశ్వంభర, భూపాలపల్లి: లక్ష్మారెడ్డి పల్లిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

# స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలు విస్తరిస్తాం: చైర్మన్ కే శివసేనారెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన ఈ తొమ్మిది నెలల కాలంలో అన్ని రంగాల్లోనే మార్పు సాధిస్తున్నట్లుగానే క్రీడారంగంలో సమూలమైన మార్పులు సాధిస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఈరోజు ఎల్బీ స్టేడియంలోని తన చాంబర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత క్రీడలకు చారిత్రాత్మకమైన బడ్జెట్ లో 364 కోట్లు కేటాయించడం జరిగిందని, గ్రామీణ క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇచ్చేందుకు నూతన క్రీడా విధానానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ప్రతి లోక్సభ నియోజకవర్గానికి ఒక స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేస్తూ వాటిని ఏర్పాటు చేయబోయే స్పోర్ట్స్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తూ సత్వర చర్యలు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాదు నగరాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం, గోల్ఫ్ క్లబ్ కు ఏర్పాట్లతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని శివసేన రెడ్డి తెలిపారు.నగరంలో ఉన్న అన్ని స్టేడియాల పునరుద్ధరణకై చర్యలు చేపడుతున్నామని, జాతీయ అంతర్జాతీయ పోటీలక తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేందుకు అన్ని స్టేడియాలను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. హైదరాబాద్ కి షాన్ హమారా షెహర్ కి జాన్ లాగా పేరు పొందిన ఫుట్ బాల్కు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ కప్ 2024 ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రతి క్రీడాంశానికి తగిన ప్రాధాన్యమిస్తూ మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం ఏరాష్ట్రం నిర్వహించనంత ఘనంగా నిర్వహించామని ఆగస్టు 27, 28, 29 తేదీలలో మూడు రోజులపాటు ఘనంగా వేడుకలు నిర్వహించడమే కాకుండా రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో కూడా ఘనంగా జాతీయ దినోత్సవాన్ని నిర్వహించి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నామని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చే ప్రాధాన్యతను విస్పష్టంగాప్రకటించడం జరిగిందని, శాసనసభ చరిత్రలో క్రీడల పట్ల అంత సుదీర్ఘమైన చర్చ జరిగిన సందర్భాలు ఆయన అన్నారు. క్రీడారంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన భరోసాతో యావత్ తెలంగాణ క్రీడ సమాజంలో నూతన ఉత్సాహం నెలకొందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలకు హాజరై క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం అందించారని వివిధ జిల్లాలలో యువత్ క్యాబినెట్ మంత్రులు గౌరవ శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు విరివిగా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆయన వివరించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నేను బాధ్యతలు చేపట్టి దాదాపు ఈ రెండు నెలల కాలంలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వమిచ్చిన నైతిక మద్దతుతో వివిధ క్రీడా సంఘాల సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలు విరివిగా చేపడుతూ క్రీడా సమాజానికి మరింత చేరువవుతామని ఆయన ప్రకటించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈనెల 28నజరిగే జాతీయ లోక్అదాలత్‌ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులతో 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ సమావేశంలో జడ్జి మాట్లాడుతూ జిల్లా కోర్టు పరిధిలో, అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని, ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు. అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని, ఈవిదంగా రాజీచేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్కఅని, ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని, ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారు అవుతారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ తెలియ జేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కంబాల పల్లి లక్ష్మయ్య (80) అనారోగ్యంతో మరణించడం జరిగింది. లక్ష్మయ్య దహన సంస్కారాల కోసం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఐదు వేల రూపాయల నగదు తన తండ్రిగారైన ఎడ్ల సుదర్శన్ రెడ్డి ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, తూడి మురళీధర్, చలమల్ల రాజేందర్ రెడ్డి, జొన్నాయికోడె మురళి, పర్ని మాధవ రెడ్డి, గూని స్వామి, ఎడ్ల కృష్ణారెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పీఈటీ పై చర్యలు తీసుకోవలంటూ రోడ్డెక్కిన విద్యార్తినులు




**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీ విద్యార్థినులు రోడ్డెక్కి ధర్నాకు దిగారు. పీఈటీని వెంటనే సస్పెండ్ చేయాలంటూ సిరిసిల్ల - సిద్దిపేట ప్రధాన రహదారి పై విద్యార్థినీలు ఆందోళన చేపట్టారు. పీఈటీ జ్యోత్స్న మేడం విద్యార్తినులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆ ఇబ్బందులు భరించలేకనే రోడ్డెక్కమని విద్యార్థినులు అన్నారు.పీఈటీ మేడం బాత్రూం లోకీ వచ్చి మమ్మల్ని బట్టలు లేకుండా వీడియోలు తీస్తు బూతులు తిడుతుందని ఎక్కడ పడితే అక్కడ కొట్టుకుంటూ తీసుకెళ్తుందని విద్యార్థినీలు తెలిపారు. పీఈటీ మేడం పెట్టె ఇబ్బందులు భరించలేకనే ధర్నాకు దిగామని అన్నారు. న్యాయం జరిగేంత వరకు మేము కదలమని రోడ్డు పై కూర్చొని పీఈటీ మేడం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పీఈటీ మేడం కొట్టిన దెబ్బలను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కళాశాలలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఈటీ జోస్నా పై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ ను కూడా సస్పెండ్ చేస్తూ వారిపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో భారీ ఎత్తున వెయ్యి మంది విద్యార్థులతో కళాశాల ముట్టడిస్తామని హెచ్చరించారు. పీఈటీ జ్యోత్స్న ను విధుల నుండి కళాశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. సమాచారం అందుకున్న తంగళ్లపల్లి పోలీసులు వారిని అడ్డుకొని విద్యార్తినులను సముదయించారు. బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నచ్చ చెప్పడంతోవిద్యార్థినులు కాలేజీ కీ వెళ్లిపోయారు. నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, బీఆర్ఎస్వి నాయకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ

**విశ్వంభర,రామన్నపేట:** సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్న దృష్ట్యా రామన్నపేట మండలంలో గల పల్లివాడ గ్రామంలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రైవేటు ఆర్వో వాటర్ ప్లాంట్స్, గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల్ని పరిశీలించారు. వాటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచాలి అనే దానిపై వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో నందుగల పరిసరాల గమనించడం తోపాటు సీజనల్ వ్యాధుల బారిన పడిన వ్యక్తులను, వారి యొక్క ఇంటి పరిసరాలను గుర్తించి వారికి అవసరమైన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గ్రామ పెద్దలను, గ్రామ ప్రజలను, గ్రామపంచాయతీ సిబ్బందిని సమావేశపరిచి, వారికి సీజనల్ వ్యాధుల గురించి, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత గురించి చెబుతూ, వేడి చేసి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని, భోజనం తినేముందు, మలవిసర్జన చేసిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, తాగునీటి పాత్రలపైన, తినే ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలని, దోమలకు, ఈగలకు ఆవాసయోగ్యమైన ప్రాంతాలను గుర్తించి, వాటిని ఏ విధంగా శుభ్రం చేయాలనే దానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని కుమార్, గ్రామీణ నీటి సరఫరా శాఖ జిల్లా అధికారి దీన్ ధయాల్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎం.పి.హెచ్.ఏ (మేల్) మల్లేష్, ఏ.ఎన్.ఎం గౌసియా, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.



**(విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం): కాజీపేట్ టూ వరంగల్ వరకు 3వ లైన్ వర్క్ చెస్తున్నారు కావున సెప్టెం బర్ 24 నుండి అక్టోబర్ 7 వరకు అప్ అండ్ డౌన్ శతవాహన, గోల్కొండ, కృష్ణా, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడినది. ప్రయాణికులు గమనించగలరు.**

## రియల్ నార్జి 70 టర్బో 5 జి మార్కెట్ లోకి విడుదల




**విశ్వంభర, బషీర్ బాగ్:** రియల్ మీ నార్జి 70 టర్బో 5 జి విభాగంలో అతి వేగవంతమైన మీడియా టెక్ డిమెన్సిటీ 7,300 శక్తి కలిగిన చీప్ సెట్ తో వస్తుందని, అది టర్బో పనితీరు, విభాగంలో 26 జీ.బీ పెద్ద డైనమిక్ ఆర్ ఏ ఎంతో పాటు వస్తుందని రియల్ మి పేర్కొంది. రియల్‌మీ నార్జి 70 టర్బో 5 జి మూడు ఆకర్షణీయమైన రంగులలో అనగా టర్బో పసుపు, టర్బో ఆకు పచ్చ, టర్బో పర్పుల్ రంగులలో 14,999 రూపాయలకు 6జీబీ ప్లస్128 జీబీ,15,999 రూపాయలకు 8 జీబీ ప్లస్ 128 జీబీ, 18,999 రూపాయలకు 12 జీబీ ప్లస్ 256 జీబీ మూడు స్టోరేజ్ రకాలలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. రియల్ మీ నార్జి 70 టర్బో 5 జి మొదటి అమ్మకం సెప్టెంబర్ 16 మధ్యాహ్నం 12 నుంచి రియల్ మీ డాట్ కామ్ ఆమెజాన్ డాట్ ఇన్ లో మొదలవుతాయని ప్రకటించింది.రియల్ మీ బడ్స్ ఎన్ 1 46 హైబ్రిడ్ నాయిస్ క్యానసీలేషన్ ని స్పష్టమైన శబ్దంతో, మెరుగైన వినికిడిని అందించడానికి 360 విస్తృత ఆడియోతో లోతైన బ్యాస్‌ని అందించడానికి 12.4 ఎం ఎం డైనమిక్ బ్యాస్ డ్రైవర్లతో వస్తుందని తెలిపింది. బడ్స్ 40 గంటల ప్లే బ్యాక్‌ని అందిస్తాయని, అవి ఐ పి 55 నీటి దూలి నిరోధకతని కలిగి ఉంటాయని ప్రకటించింది.

## సంగారెడ్డి జిల్లా పలు ఆస్పత్రులలో ఆకస్మిక తనిఖీలు




**విశ్వంభర, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా స్టేట్ క్లినికల్ ఎస్టాబ్లెస్మెంట్ యాక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ పుష్పవాణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవితేజ, స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని పలుఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని శ్రీ చరిత హాస్పిటల్, మంజీరా హాస్పిటల్, వినోద్ హాస్పిటల్, శిశురక్ష హాస్పిటల్ లను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ రికార్డులను తనిఖీ చేశారు. వాటికి సంబంధించిన పత్రాలను స్వాధీనపరుచుకొని వాటిని పరిశీలించి నివేదికను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కు సమర్పించిన తర్వాత ఏవైనా లోపాలు ఉన్నట్లయితే దానిపై తగు చర్యలకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తామని తెలియజేశారు. ఇట్టి హాస్పిటల్ లో వివిధ శాఖల అనుమతి పత్రాలను పరిశీలించి వారు అందిస్తున్న చికిత్స సేవలను, వారు వసూలు చేయుచున్న రుసుములను, వాటికి సంబంధించిన బిల్స్, కే షిట్లను పరిశీలించి వారు హాస్పటల్లో ప్రదర్శించిన ధరల పట్టికలతో పోల్చి చూశారు. ఆ హాస్పిటల్లో ఫైర్ సేఫ్టీ విధానాల్ని బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్, హాస్పిటల్లో పనిచేయుచున్న సిబ్బంది వివరములు, వారి యొక్క సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి గాయత్రి దేవి, మీడియా ఆఫీసర్ శ్రీ ప్రసాద్ మాస్, వి రవి, సీనియర్ అసిస్టెంట్ స్టేట్ క్లినికల్ ఎస్టాబ్లెష్మెంట్ యాక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్స్, సునీల్ రాజ్, సిహెచ్ఓ రమావాని, (డిఎస్ఓ) అనిల్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేశ్వర దేవాలయ నూతన కార్యవర్గం ఎన్నిక



**విశ్వంభర, నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సురేపల్లి కుచేలు, ఉపాధ్యక్షులుగా చెరిపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వెంకటేశం, కోశాధికారిగా ఎలె నరసింహ, సహాయ కార్యదర్శిగా చిలుకూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి లుగా మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్, కార్యవర్గ సభ్యులుగా మాకం యాదగిరి, పున్న విజయ్, గంజి రాములు, దోర్నాల అంజయ్య, మాకం రామకృష్ణ, సురేపల్లి రాములు, సురేపల్లి జవహర్, సింగం భాస్కర్లు, ఎన్నికయ్యారు.

## భక్తులు లేక వెలవెలబోతున్న భద్రాచలం రామాలయం



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయం భద్రాచలంలో గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు పడటంతో భక్తుల తాకిడి తగ్గింది. గురువారం భద్రాచలం రామాలయంలో భక్తులు లేక ప్రధాన కూడలులు ఎప్పుడూ భక్తులతో రద్దీగా ఉండే స్వామి వారి మాడవీధులు వెలవెల బోతున్నాయి. ప్రత్యేక దర్శనం ఉచిత దర్శనం మరియు క్యూలైన్లలో భక్తులు లేక రామాలయం అంత నిర్మానుషంగా మారింది. రామాలయం నిర్మానుషంగా మారడానికి కారణం గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు ప్రధాన కారణమని చెప్పవచ్చు.

## పోషకాహారంతోనే చిన్నారుల ఎదుగుదల



**విశ్వంభర, ఆమనగల్లు:** పోషణ మాసం సందర్భంగా ఆమనగల్ మండలం ఆమనగల్ ఏడబ్ల్యుసి సెంటరులో "పోషక వేడుకలు" కార్యక్రమము నిర్వహించారు. అందులో భాగంగా కార్యక్రమానికి విచ్చేసిన సూపర్ వైజర్ అనిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలింతలు సమతుల ఆహరం తీసుకోవాలని, పోషకాహరంలో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, చిన్నారులు పోషకాహారం తోనే ఎదుగుదల వస్తుందని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను తప్పక అంగన్ వాడి కేంద్రంలకి పంపించడం ద్వారం వారికి ఆరోగ్యంతో పాటు ఆట, పాటలతో విద్య లభిస్తుందని దీని ద్వారా మానసిక, శారీరక, సాంఘిక అభివద్ధి ఉంటుందని తెలిపారు.అంగన్వాడి కార్యకర్తలు సంధ్య, విమల, ఆయా, తల్లుల్లు, పిల్లలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఎలక్ట్రానిక్ ఆటోల పంపిణీ



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సరికొత్త పథకాలను ప్రవేశపెడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అందులో మరీ ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారు. ఇప్పుడు తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నా రు. డ్వాక్రా మహిళలకు సంబంధించి తాజాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం కొలు వుదీరిన రెండు రోజులకే 6 గ్యారెంటీల్లో రెండు గ్యారంటీలను అమలు చేసింది కాంగ్రెస్. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన తర్వాత ఒక్కొక్క గ్యారెంటీని ప్రారంభించుకుంటూ వస్తోంది. తాజాగా ప్రభుత్వం డ్వాక్రా పొదుపు సంఘాల మహిళ లకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపి ణీ చేయాలనీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా సమాచారం వస్తోంది. జనగామ జిల్లా పాలకుర్తిలో ఓ మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోను పంపిణీ చేశారు. దీంతో ఆ మహిళ సంతోషం వ్యక్తం చేసింది. డ్వాక్రాగ్రూపులో ఉన్న మహిళలకు లేదా ఆమె కుటుంబంలో లైసెన్స్ ఉన్న వ్యక్తికి ఈ ఎలక్ట్రిక్ ఆటోను ఇవ్వనున్నారు. అయితే ప్రభుత్వం స్త్రీ నిధి లోన్ నుంచి ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ను కొను గోలు చేసి ఇవ్వన్నారు. మహిళలు ఇలా తీసుకున్న ఈ రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆటోలకు ఛార్జింగ్ పాయింట్ల కోసం ప్రభుత్వ అధికారులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.

## విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత



**విశ్వంభర, భూపాలపల్లి:** ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, కెజిబివి, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మంమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు వాస్తవ నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, కేజిబివి, మోడల్ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మరమ్మతులు, ప్రాథమిక, కమ్యూనిటి ఆసుపత్రులు నిర్మాణ ప్రగతి పనులపై పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టీజి డబ్ల్యూఐడిసి, టిజిఎంఐడిసి, వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, కెజిబివి, మోడల్ రెసిడెన్షియల్ వసతి గృహాలు 55 ఉన్నాయని, అట్టి వసతి గృహాలు మరమ్మతులు చేపట్టేందుకు సోమవారం వరకు అంచనా నివేదికలు అందచేయాలని టిజి డబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్‌పీఆర్ ఈ ఈ దిలీప్, టీజడబ్ల్యూఐడిసి ఈ ఈ నరేందర్ రెడ్డి, టిజిఎంఐడిసి ఈ ఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కరెంటు మీటర్ మంజూరు చేయండి



**విశ్వంభర, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ అధికారులు సమిష్టిగా నిర్వహిస్తున్న పేదల ఇండ్లకు కరెంటు మీటర్ల మంజూరి పథకాన్ని సమగ్రవంతంగా నిర్వహించాలని నిబంధనల పేరిట ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర శాసనమండలి సభ్యులు తక్కెళ్ళ పెల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న వార్డు కౌన్సిలర్లు మార్నేని శ్రీదేవి ర,ఘు ఎడ్ల వేణు, టిఆర్ఎస్ నాయకులు రవికుమార్, తేళ్ళ శ్రీనివాస్ మారినేని కిరణ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్సీ కోరారు. ఎం.ఎల్.సి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఎలక్ట్రిసిటీ సి.డి.ఎం.ఏ.కి ఫోన్‌చేసి మహబూబాబాద్ మున్సిపాలిటీలో విద్యుత్ అధికారులు నిబంధనల పేరిట విద్యుత్ మీటర్ మంజూరి చేయుటకు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని తక్షణం ఇంటి నెంబర్లతో సంబంధం లేకుండా లబ్ధిదారుల నుండి అఫిడవిట్లు స్వీకరించి కరెంటు మీటర్లుమంజూరుచేయాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**విశ్వంభర, సంగారెడ్డి జిల్లా:** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొ ని వస్తున్నాం ని అన్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. మండల విద్యాధికారులు పీపీ రాథోడ్, జెమిని కుమారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బేస్ బాల్ పోటీలకు పర్వతగిరి పాఠశాల విద్యార్థి



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ మండలంలోని జెడ్.పి. హెచ్. ఎస్. పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి భానోత్ గణేష్ రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 14వ తారీకు నుండి 16వ తారీకు వరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి 11న మహబూబాబాద్ నందు జరిగిన జిల్లా స్థాయి సెలక్షనందు ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుగాను అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మందుల పద్మ ఉపాధ్యాయులు నట్టే రవి, మస్కపురి రవికుమార్, కందుల ప్రేమ్ కుమార్, జి ఉమారాణి, జన్ను కృష్ణ, ఎన్ ప్రభాకర్, కే.వెంకటేశ్వర్లు, శ్రీలత, బేస్ బాల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుపుప్పాలసంజీవరావు, కల్లూరి ప్రభాకర్, అవ్వారి శ్రీనివాస్ విద్యార్థులు, అభినందించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలో ఈరోజు జరిగిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి శంభూనాథ్ దుండియా, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రామన్నపేటకు చెందిన నకిరెకంటి మొగులయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సభ్యత్వాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం



**విశ్వంభర, భూపాలపల్లి:** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లోని రాజరాజేశ్వర వసతి గృహంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలసి రెవెన్యూ, పోలీస్ పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, మత్స్య శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16, 17 తేదీల్లో కాళేశ్వరం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనానికి భూపాలపల్లి, ములుగు, వరంగల్ జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ఠ మైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు యంత్రాంగం సూచనలు పాటించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు పర్యవేక్షణకు అధికారులకు విధులు కేటాయించామని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం చేయడానికి రెండు పాయింట్లు అలాగే రెండు క్రేన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని క్రేన్స్ ద్వారానే విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు జిల్లా యంత్రాగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి ఉంటుందని భక్తులు సహకరించాలని సూచించారు. నిరంతర పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా భక్తులకు త్రాగునీరు ఏర్పాట్లు చేయాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఏదేని సమస్య వచ్చినా విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నయ ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మేఘా సంస్థ ద్వారా రెండు జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గజ ఈత గాళ్ళు లైఫ్ జాకెట్లు ధరించి సిద్ధంగ ఉండాలని మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు అక్కడక్కడ రహదా రులపై గుంతలు ఎర్పడ్డాయని మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశిం చారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని తెలిపారు.మరుగుదొడ్లు గుర్తించే విధంగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏదేని సమస్య వస్తే అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. 9 రోజుల పాటు నైవేద్యాలు అందుకున్న వినాయకుడు గంగమ్మ వడికి చేరుతున్నాడని ఎలాంటి అపశ్రుతులకు అవకాశం లేకుండా భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఏర్పాట్లను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. రెండు రోజులు మద్యం విక్రయాలు నిలిపివేయాలని సూచించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గాలలో పటిష్ఠ మైన నిఘా ఉంటుందని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలని, 24 గంటలు పనిచేయు విధంగా అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి



**విశ్వంభర, నారాయణపూర్:** తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాలుగా చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో లభించదగ్గ పోరాటం ఏదైనా ఉందంటే అది సాయుధ రైతాంగ పోరాట చరిత్ర అని చెప్పాలన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటంలో ఎన్నో ప్రాణాలను అర్పించిన చరిత్ర కమ్యూనిస్టులకి దక్కిందన్నారు. సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆ పార్టీ ఎన్నడూ కూడా స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటంలో మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రభుత్వమే, దానిని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చన గోని గాలయ్య యాదవ్, కురుమిద్దె శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, పొట్ట శంకరయ్య, వీరమల్ల యాదయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, ముత్యాల అంజయ్య, పల్లె మల్లారెడ్డి, ముత్యాలు, బైకని రాజు, పందుల యాదగిరి, సుధాకర్, గాలయ్య, రామ్ రెడ్డి, సిరిపంగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపైన సమీక్ష సమావేశం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వనమాహోత్సవ కార్యక్రమం, ఉపాధి హామీ పనుల పైన ఎంపీడీఓ రాములు నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కసంరక్షణ చర్యలు చేపట్టాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్ కి ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పారిశుధ్య పనులు రెగ్యులర్ గా చేయించాలని అన్నారు. ఏపీఓ బి రమేష్, ఈసీఎస్ శ్రీనివాస్, ఉపాధి హామీ టీఏలు ఎ మల్లేష్, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డినిర్మల, కంప్యూ టర్ఆపరేటర్ బి.శ్రావణ్ కుమార్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## మృతుని చిత్ర పటానికి ఘనంగా నివాళులు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉపాధి హామీ పథకం కార్యాలయం ముందు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ సాయికిరణ్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడు సాయికిరణ్ ఆత్మకు శాంతి కలగాలని ఆత్మకూరు(ఎం) మండలం ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఇస్తారి, సురేష్, సమలత, యాదమ్మ,నర్మద,రేణుక,ధనలక్ష్మి,శైలజ,శ్రీనివాస్,రవిందర్‌రెడ్డి,కిష్టయ్య, రాములు, మల్లేశం, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానత్సవం



**విశ్వంభర, రాజేంద్రనగర్** : ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5న పురస్కరించుకొని గురువారం మైలర్ దేవ్ పల్లి దుర్గా కన్వెన్షన్ హాల్లో పీఆర్టీయూ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానత్సవం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఎంఈఓ శంకర్ రాథోడ్, నోడల్ ఆఫీసర్స్ విజయ్ కుమార్ కిషన్, జిల్లాస్థాయి మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సికిందర్ నగర్ గ్రామప్రజల సమస్యకు పరిష్కారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలసి తమ సమస్యను తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు, గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది. ఈ అంశాన్ని ఉన్నత అధికారులకు తెలిపి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. దీంతో 24గంటల్లో అధికారులు అక్రమ పొతిని రద్దు చేయడంతో మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచాడు.

## ఆడమ్స్ హెవెన్‌లో ఘనంగా వినాయక నవరాత్రులు



**విశ్వంభర, తార్నాక** : వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని తార్నాక స్ట్రీట్ నెంబర్ 10లోని ఆడమ్స్ హెవెన్‌లో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు విజయేందర్ లాషియల్, మే వైలెట్ లాషియల్, సీజల్ లాషియల్, అన్స్ లాషియల్, షియా లాషియల్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు.విజయేందర్ లాషియల్ మాట్లాడుతూ.. 9రోజుల పాటు జరిగే నవరాత్రులు సందర్భంగా విద్యార్థులు, యువత వివిధ సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అన్నదాన కార్యక్రమానికి స్వచ్ఛందంగా వాలంటీర్లు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. శ్రావణ్ రెడ్డి, నరేష్, శశాంక్, కే నరేష్, శ్రీనివాసు, రాజు, వెంకట్, శ్యామ్, రాజేష్, మోహన్, రాజి రెడ్డి, వంశీ, జి బాబు, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్, అఖిల్, బాలు తోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమర్జనంకు పకడ్బందీ చర్యలు



**విశ్వంభర, మహబూబాబాద్:** గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పీ. ఎస్. కోరారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.నిమర్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు పాలాభిషేకం



**విశ్వంభర, హైద్రాబాద్** : కోఠి లోని మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంపై స్టేట్ జనరల్ సెక్రటరీ సేవాదళ్ కాంగ్రెస్ టీ.నిరంజన్ హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా కోఠి లోని మహిళా విశ్వ విద్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ జనరల్ సెక్రటరీ సేవాదళ్ కాంగ్రెస్ టీ.నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ లో భూమికోసం –భుక్తి కోసం వెట్టిచాకిరీ –దాస్య శృంఖలాల విముక్తికోసం, ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ ఎదురించేవిదంగా ఎంతో మందికి పోరాట పటిమ ఉద్యమ స్ఫూర్తిని నింపిన పోరాట తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు.

## ముస్లిం కమిటీ సభ్యులతో డిఎస్పి సమావేశం



**విశ్వంభర, భూపాలపల్లి:** మీలాద్ ఉన్ నభి పండుగ ను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మసీద్ కమిటీ సభ్యులతో గురువారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ నందు కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు మరియు ఎస్సై కే పవన్ కుమార్ సమావేశం అయ్యారు. డిఎస్పి మాట్లాడుతూ శాంతియు తంగా పండుగను నిర్వహించుకోవాలని, ఇతర పండుగ జరుపుకునే నిర్వాహకులతో గొడవలకు తావియ్యవద్దని, ఎటువంటి చిన్న సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

## ఎస్ఎస్‌వీఎం టీచర్‌కు బెస్ట్ టీచర్ అవార్డు



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం లోని ఎస్ ఎస్ వీ ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్ కొయ్యల సాయి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. గురువారం కాటారం కేంబ్రిడ్జి స్కూల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కాటారం ఎస్ ఐ అభినవ్, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ పై ఒక పీరియడ్ నిర్వహించాలని సూచించారు. చిన్న చిన్న పిల్లలే గంజాయి తదితర మాదకద్రవ్యాలకు అలవాటు పడి తల్లిదండ్రుల మాటలను కూడా లెక్క చేయకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. బెస్ట్ ఉపాధ్యాయుడు సాయి మాట్లాడుతూ స్కూల్ బెస్ట్ టీచర్ గా ఎంపిక చేసిన ఎస్ ఎస్ వీ ఎం కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మ కాటారం ఏరియా కమిటీ ప్రెసిడెంట్ కొట్టే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ రావు, జిల్లా ప్రధాకార్యదర్శి సంపత్ రావు, ఐదు మండలాల పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రోత్సవాలలో ప్రత్యేక పూజలు



**విశ్వంభర, నర్సాపూర్:** నర్సాపూర్ నియోజకవర్గంలో గురువారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ పట్టణంలో విఘ్నేశ్వర కాలనీలో వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగాపూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో జరిగిన పుట్టిన రోజు వేడుకలల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత గంగాధర్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రాధ క్రిష్ణ, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మాత్, మణిదిప్, మోహన్ దాస్ గౌడ్, శివ్వంపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, మహేష్, విజయ్ కుమార్ యాదవ్, సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో గణనాధునికి ప్రత్యేక పూజలు



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆరోవార్డు హనుమాన్‌నగర్ లో ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర గణేష్ నవరాత్రుల సందర్భంగా గణనాధునికి గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిధులు ఏలేటి ప్రవీణ్ రెడ్డి, వీరారెడ్డి, బంగారు శ్రీధర్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శంకరాచారి, రవీంద్ర చారి, గుర్లింగం, పూజలో పాల్గొనడం జరిగింది. పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



**(విశ్వంభర, హైదరాబాద్): ఇసేనియా బజార్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శైలేందర్ యాదవ్ అజయ్ తుల్సన్, శ్యామ్, జైచంద్ర శక్తి, తరుణ్, ఉపేందర్ యాదవ్, శైలేష్ పాల్గొని ఎమ్మెల్యే రాజాసింగ్ ను సన్మానించారు.**

# సైబర్ మోసాల బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలి

- ఫోన్‌లో బ్యాంక్ వివరాలు అడిగితే సైబర్ మోసగాళ్లు అని గుర్తించండి
- లోన్‌యాప్‌ల నుండి రుణాలు తీసుకోవద్దు
- ఉచితాలు, బహుమతులు ఆశ చూపి ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి అంటారు
- బ్యాంక్ అకౌంట్ అప్డేట్ చేయాలి ఆధార్, ఓటీపీ, పిన్ చెప్పండి అంటారు
- హాస్పటల్‌లో ఉన్నాను అత్యవసరంగా డబ్బు కావాలి అని మీ ఫ్రెండ్ ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ నుండి మీ ఫ్రెండ్ లాగా మెసేజ్ పెడతారు
- తక్కువ ధరకు వాహనాలు ఉన్నాయి అని ఫోన్‌కు సందేశాలు పంపుతారు.
- ఇవి అన్నీ సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఎత్తుగడలు అని గుర్తించండి
- ఎస్పీ సూర్యాపేట జిల్లా : సన్ ప్రీత్ సింగ్




**విశ్వంభర, సూర్యాపేట:** పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసగాళ్లు అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల బ్యాంక్ ఖాతాలనుండి డబ్బును దొంగలించి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికతను సద్వినియోగం చేసుకొని, ప్రజల అవసరాలను ఎరగా వేసి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలు అజాగ్రత్తగా ఉండి అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, పిన్ నంబర్, ఓటీపీ నంబర్స్, ఆధార్, పాన్ కార్డ్ నంబర్స్ తెలిపితే మోసపోతారు అని ఎస్పి తెలిపారు. ప్రజల సెల్ ఫోన్లకు, మెయిల్ అకౌంట్లకు బ్లూ లింక్ మెసేజ్ లు పంపడం, అలాగే బహుమతులు వచ్చాయంటూ ప్రలోభ పెట్టడం, బ్యాంకులో వివరాలు తప్పుడుగా నమోదయా యని ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, ఇంట్లో వారికి లేదా స్నేహితులకు ఆరోగ్యం బాగాలేదు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తెలిసిన వాళ్ళ సోషల్ మీడియా అకౌంట్స్ నుండి మెసేజ్ పెట్టి డబ్బులు కావాలని అడగడం, వాహనాలు, ఫర్నిచర్, ఆర్నమెంట్స్ లాంటివి మీకు బహుమతి వచ్చినవి అని చెప్పడం, ప్రాసెసింగ్ ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్లయితే మీకు బహుమతులు అందిస్తామంటూ ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, మీఅకౌంట్‌కు మిస్టేక్‌లో డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యాయి అని తెలపడం ఇలాంటివి అన్ని సైబర్ మోసగాళ్లు ఎత్తుగడలు అని ప్రజలు గ్రహించాలి అని అన్నారు. ఇలా రకర కాలుగా సైబర్ నేరగాళ్లు వినియోగదారుల్ని నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కాజేస్తున్నారు అన్నారు. సైబర్ మోసానికి గురై డబ్బు పోగొట్టుకుంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందిస్తే కేసు నమోదు చేసి మీ నగ దును హోల్డ్ చేసే అవకాశం ఉన్నది. సైబర్ మోసానికి గురైన ప్రతి ఒక్కరూ కచ్చితంగా పిర్యాదు చేయాలి. సైబర్ మోసాలను అరికట్టడానికి ప్రజల జాగ్రత్తలు చాలా ముఖ్యమైనవి. సైబర్ మోసాల నివారణకు జిల్లాలో సైబర్ సెక్యూరిటీ సెల్ పటిష్టంగా పని చేస్తున్నది. సైబర్ మోసాల పట్ల సైబర్ వారియర్స్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాము. ప్రతి పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ పని చేస్తున్నారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి కార్యాచరణతో పని చేస్తున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నిత్యం అవగాహన నిర్వహిస్తున్నాం, పోలీసు కళాజాత బృందం, సైబర్ సెక్యూరిటీ సెల్, స్థానిక పోలీసులు కళాశాలల్లో, కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నారు అని ఎస్పి గారు అన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**విశ్వంభర,కోరుట్ల:** కోరుట్ల మండలంలోని నాగులపేట, గుమ్లాపూర్, మోహన్ రావుపేట, చిన్నమెట్ పల్లి, పైడిమడుగు, అయిలపూర్ గ్రామాల్లో తొమ్మిది లక్షల ఒకవేయ్యి నాలుగు వందల రూపాయల విలువగల తొమ్మిది కల్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ మాజీ జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ తోట నారాయణ, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడుగు సందయ్య, ఇప్ప రాజేందర్, గగడికొప్పుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న సురబి నవీన్ కుమార్



**విశ్వంభర,కోరుట్ల:** కోరుట్ల పట్టణం ప్రకాశం రోడ్డులో గల ప్రకాశం యంగ్ స్టార్ యూత్ నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పాల్గొన్నారు. హనుమాన్ నగర్ లో గణేష్ సేవాదళ్ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రకాశం యంగ్ స్టార్ యూత్ కార్యకర్తలు గణేష్ సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు దళ సభ్యురాలు లొంగుబాటు



**విశ్వాంబర ప్రతినిధి ఎటునాగారం:** ములుగు జిల్లా మావోయిస్టు పార్టీ దళ సభ్యురాలు ఎటు నాగారం పోలీస్ ఎదుట బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో లొంగిపోయింది నాగా రం శివం ఉపాధ్యాయ విలేకరుల సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు చతిస్గడ్‌రాష్ట్రం మావోయిస్టుపార్టీ సిద్ధాంతాలు నచ్చకపార్టీ నుంచి బయటకు వచ్చి లొంగి పోయిందని తెలిపారు. 2019 మిలీషియా సభ్యురాలుగా చేరింది అని అన్నారు. ఆ తర్వాత అతని దగ్గర ఆరునెలలు పని చేసిందని రెండవ సెంట్ర ల్ రీజినల్ కమాండర్ పార్టీ సభ్యురాలుగా పదోన్నతి కల్పించారని వివరించారు అక్కడ ఆమె దలకమాండర్‌గార్డుగా సంవత్సర కాలం పాటు పని చేసిందని ఆ తర్వాత సెంట్రల్ రిజర్వ్ ఒకటవ ప్లాటుల్లో చేరిందని వివరించారు 2023 ఆమె ఏరియా కమిటీ సభ్యురాలుగా హోదా పొందినారు సోమిడికి రూలు నాలుగు లక్షల రివార్డ్ ఉందని ఏఎస్పీ తెలిపారు ఆయా హోదాల్లో పనిచేసి నప్పుడు పలు హింసాత్మక సంఘటనలో సహా చతిస్గడ్ రాష్ట్రం కర్రెగుటల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె పాల్గొంది అని తెలిపారు ఆ ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు చెందారని అన్నారు. Elections జాగురాగొండ పిఎస్ పరిధిలోని కుందేర్ గ్రామంలో ముగ్గురు సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ లను కాల్చి చంపిన సంఘటనలో సోమిరెడ్డి పాల్గొని తెలిపారు రాష్ట్రం ధర్మారం క్యాంపుపై జరిగిన దాడిలో పెద్ద బట్టుమొల్లోని కవురా గుట్టల్లో జరిగిన పోలీస్ కాలపుల్లో తప్పించుకుందని వివరించారు. మావోయిస్టు పార్టీ భావాజాలంపై విరక్తితో బయటికి వచ్చిందని అన్నారు. డబ్బులు వసూలు చేసి ముఖ్య నేతలకు పంచే విధానం జన జీవన స్రవంతిలో కలుస్తుందని ఎస్పీ తెలిపారు.

## విష జ్వరాలు ప్రబలకుండా
## ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**విశ్వంభర, చింతపల్లి:** విష జ్వరాలు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని విరాట్ కాలనీ సీపీఎం శాఖ మహాసభలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ అనేక గ్రామాలలో విష జ్వరాలు ప్రబలుతున్న వాటి నివారణకు చర్యలు చేపట్టడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని విమర్శించారు. రెండు నెలలుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు డాక్టర్లు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషజరాలు అంటువ్యాధుల భారి నుండి ప్రజారోగ్య నివారణకు అన్ని గ్రామాలలోనూ పారిశుద్ధ్యం చర్యలు వేగవంతం చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్సీ సెంటర్లలో 24 గంటలు వైద్యం అందేలా చూడలన్నారు. అన్ని గ్రామాలలో వైద్యారోగ్యం సిబ్బందిని ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. సీపీఎం శాఖ మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. విరాట్ కాలనీ గ్రామ శాఖ కార్యదర్శిగా పోలోజి బ్రహ్మం, కమిటీ సభ్యులు మోహన్, భిక్షమాచారి, శ్రీనివాసచారి, రాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్




**విశ్వంభర, హనుమకొండ:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబం ధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణేశునికి 190 రకాల పదార్థాలతో నైవేద్యం సమర్పణ



**విశ్వంభర, షాద్ నగర్:** షాద్ నగర్ పట్టణం లోని మల్లికార్జున కాలనీ గణేష్ వద్ద కాలనీ మహిళలు 190 రకాల పదార్థాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్, నక్కల వెంకటేష్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కృష్ణయ్య, నరేందర్ రెడ్డి, సర్వం, రమేష్ , గందే శంకర్, రాజ్ కుమార్, కల్వ నరేందర్, శ్రీనివాస్, నక్కల విజయ్, గుబ్బ అశోక్, చందు నాయక్, రవి నాయక్, హనుమంతు, శ్రీకాంత్, పూర్ణచందర్, తదితర కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

## కడ్తాల్, మైసిగండి గ్రామాల్లో ఘనంగా గణేష్ నిమజ్జనం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండల కేంద్రం, మైసిగండి గ్రామాలలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలంవేసి ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ సభ్యుడు శ్రీనివాస గౌడ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి యాట నరసింహ, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, మరియు లక్ష్మణ్,అమ్రునాయక్, దశరథ్, శివ, యాదగిరి, గోపి, ప్రవీణ్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, కాజీపేట:** కాజీపేట పట్టణం, 62వ డివిజన్ లో గణపతి నవరాత్రిబిఉత్సవాల్లో భాగంగా స్వయంభు శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన విశిష్ట పూజా కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పెద్దలు, పలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి మండపాలను దర్శించుకుని, ఘనంగా పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసిన నాయిని రాజేందర్ రెడ్డి, జక్కులబిరవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులకు పెద్దలు, యూత్ సభ్యులు, కాలనీ వాసులు ఘనసన్మానం చేశారు. మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, ఎండి అంకుష్, ఆరూరి సాంబయ్య, సిరిల్ లారెన్స్, పసునూరి బిమనోహర్, రాజ్ కుమార్, టబ్బు, ఇప్పబిశ్రీకాంత్, విజయ్, రాజులు, వీరేష్, కాజీపేటపట్టణ సీనియర్ నాయకులు, 62,63,47 డివిజన్ ల అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్, హజ్గర్, నీలక్క, శివరాం, రమేష్, కాయిత రాజు, సుధీర్, రామ్ కి, భాస్కర్, రామ్, రాజేష్, కొండ శివ, సాయి, 62వ డివిజన్, 63వ డివిజన్, 47వ డివిజన్, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు, స్థానికులు, కాలనీవాసులు, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ




**విశ్వంభర, జగిత్యాల:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల పట్టణంలోని స్థానిక తాహశీల్ చౌరస్తా వద్ద దేశంలో మతకల్లోహాలు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా విద్వేషపూరిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్,డి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్లా సత్యనారాయణ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రెంటం జగదీష్, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రాంరెడ్డి, ధర్మపురి, నర్సయ్య, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, బొడ్డు పెద్ద గంగన్న, ఇట్నేని రమేష్, బద్దల గంగరాజు, ఆముద రాజు, దివాకర్, ఆకుల మహేష్ మరియు జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్ర వీరునికి ఎర్ర ఎర్రని దండాలు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని వారి మృతికి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సీపీఎం మండల కమిటీ తరపున విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు తెలిపారు. గురువారం రోజు సాయంత్రం హాస్పటల్లో చికిత్స పొందుతూ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో మృతి చెందిన సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా తన పోరాట జీవితం ప్రారంభించి సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ భారతదేశంలో సీపీఎం పార్టీ ఎదుగుదలకు అనేక ఉద్యమాలను నిర్మించిన ఎర్రవీరుడని తెలిపారు. తను చదువుకున్న రోజుల నుండి అభ్యుదయ భావాలతో ఉంటూ ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరి ఆ సంఘ అభివృద్ధికి విశేషంగా కృషిచేసి తదనంతరం సీపీఎం పార్టీ సభ్యునిగా కొనసాగుతూ అనేక పదవులను అలంకరించి ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి సీపీఎం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన సీతారాం ఏచూరి మరణం పార్టీకి ఒక ముందు చూపు గల నాయకుని కోల్పోయినట్టు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి మరణం పట్ల సీపీఎం పార్టీ మండల కమిటీ సంతాపాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, చిన్న బత్తిని రోమన్, నాయకులు వడ్డెబోయిన మహేందర్, వంగపల్లి సాయిలు, చెరుకు అనిల్, గోసాంగి పరమేష్, మేడూజు నరసింహ చారి, కట్ల శ్రీనివాస్, బోట్ల మైసయ్య, బోల్ల మల్లయ్య, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# నువ్వు రాకపోతే నేనే వస్తా.. తేల్చుకుందాం రా..!

**కౌశిక్‌రెడ్డికి అరికెపూడి గాంధీ సవాల్..**

**అన్నట్లుగానే ఇంటికెళ్లిన అరికెపూడి**

**ఉద్రిక్తత..అక్కడే బైఠాయింపు..**

**ఇరువర్గాల మధ్య ఘర్షణ**

**అరెస్టు చేసిన పోలీసులు**

**ఇదేం ఇందిరమ్మ రాజ్యం..**

**అంటూ హరీష్ రావు ఫైర్**

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మధ్య సవాళ్ల పర్వంతో హైటెన్షన్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. 'నీ ఇంటికొస్తా.. నట్టింటికొస్తా.. నీ ఇంటిపైనే బీఆర్ఎస్ జెండా ఎగరేస్తా'.. ఇది కౌశిక్‌రెడ్డి సవాల్..! 'దమ్ముంటే నా ఇంటికి రా.. నువ్వో నేనో తేల్చుకుందాం'.. ఇది అరికపూడి గాంధీ ప్రతిసవాల్..! ఫిరాయింపుల ఎపిసోడ్‌లో నిన్న చీరా-గాజులు చూపిస్తూ కౌశిక్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు అగ్గి రాజేసింది.. ఇప్పుడు అది మరింతగా భగ్గుమంది..! కౌశిక్‌రెడ్డి మాటలను సీరియస్‌గా తీసుకున్న గాంధీ ఆయన ఇంటికి వెళ్లడంతో ఉద్రిక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అరికెపూడి గాంధీని, ఆయన అనుచరులను పోలీసులు అరెస్టు చేశారు.

***కౌశిక్ రెడ్డి మాటలను సీరియస్‌గా తీసుకున్న అరికెపూడి గాంధీ..***

అరికపూడి గాంధీ అయితే.. కౌశిక్ తీరును, మాటల్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు.. కౌశిక్‌రెడ్డి సవాల్‌కు అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు అరికెపూడి గాంధీ.. దమ్ముంటే రా.. నువ్వోనేనో తేల్చుకుందాం అంటూ కౌశిక్‌రెడ్డికి ప్రతి సవాల్ విసిరారు. తానేమీ చేతులు కట్టుకుని కూర్చోలేదు.. దేనికైనా సిద్ధం అంటూ ఒక రేంజ్‌లో కౌంటర్ ఇచ్చారు అరికెపూడి గాంధీ.. తాను సీనియర్ శాసన సభ్యుడినని.. నాపై మాట్లాడే అర్హత కౌశిక్‌రెడ్డికి లేదన్నారు.. కేసీఆర్‌కు తనకు ఎలాంటి విభేదాలు లేవని.. తాను ఎప్పుడూ గౌరవం ఇస్తానంటూ పేర్కొన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి బ్రోకర్ల వల్ల.. చాలామంది పార్టీకి దూరమయ్యారంటూ అరికెపూడి గాంధీ ఫైర్ అయ్యారు. 11గంటలకు నాఇంటికి రా.. లేకపోతే 12గంటలకు నీ ఇంటికొస్తానంటూ కౌశిక్‌రెడ్డికి అరికెపూడి సవాల్ చేశారు. పోలీస్ సెక్యూరిటీ అవసరమే లేదు.. నీ దమ్మేంటో నా దమ్మేంటో తేల్చుకుందాం అంటూ గాంధీ పేర్కొన్నారు. కేసీఆర్‌ను, బీఆంఎస్‌ను భ్రష్టు పట్టిస్తున్నది కౌశిక్‌రెడ్డే.. అని.. దేనికైనా తాను సిద్ధం.. అంటూ పేర్కొన్నారు. కౌశిక్‌రెడ్డికి తనకు మధ్య జరిగే యుద్ధం ఇది అంటూ పేర్కొన్నారు.ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతానని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి కౌశిన్రెడ్డి తీరు సరిగా లేదన్నారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాల్కొందని విమర్శించారు. ఆయన కోవర్టుగా వ్యవహరించారన్నారు. కౌశిక్‌రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బీఆర్ఎస్‌లో స్థానం కల్పించారని మండపడ్డారు. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.తన ఇంటికి ఆయన రాకపోతే.. తానే ఆయన ఇంటికి వెళతానని వ్యాఖ్యానించారు.

అరికెపూడి చేసేదే బ్రోకరిజం అంటూ మండిపడ్డ కౌశిక్ రెడ్డ..

అనంతరం మాట్లాడిన కౌషిక్ రెడ్డి.. అరికెపూడి చేసేదే బ్రోకరిజం అంటూ మండిపడ్డారు. ఆయన అందర్నీ అనడం కాదు.. ఆయన చరిత్ర ఏంటో చూసుకోవాలన్నారు. అయితే.. చీర, గాజుల అంశాన్ని డైవర్ట్ చేస్తున్నారని.. చీర కట్టుకుని బస్సు ఎక్కాలని సీఎం అన్నారు.. రేవంత్ మాట్లాడినందుకే మేం మాట్లాడుతున్నామని కౌషిక్ రెడ్డి తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు గజగజ వణుకుతున్నారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనా, కాదా అనేది గాంధీ స్పష్టత ఇవ్వాలన్నారు. కేసీఆర్‌తో గాంధీకి ఇబ్బంది లేకపోతే..తామంతా స్వాగతం పలుకుతామన్నారు. గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీనిపై అరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. అయితే.. అటు కౌశిక్‌రెడ్డి సవాల్‌తో.. ఇటు అరికెపూడి గాంధీ ప్రతి సవాల్ తో ఇద్దరి నేతల ఇంటి దగ్గర పోలీసులను భారీగా మోహరించారు. ఇరు నేతల వ్యాఖ్యలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. పోలీసులు కౌశిక్‌రెడ్డి బయటకు రాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

***కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన అరికెపూడి..***

అన్నట్టుగానే అరికెపూడి గాంధీతోపాటు ఆయన అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంటికి భారీగా చేరుకోవడంతో రణరంగంగా మారింది. కౌశిక్ రెడ్డి ఇంటివద్ద తన అనుచరులతో కలిసి అరెకపూడి గాంధీ బైఠాయించారు. పోలీసులు ఆయన్ను పంపించే ప్రయత్నం చేయగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని బయటకు పిలవాలని.. లేదంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అరెకపూడి గాంధీ అనుచరుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ కౌశిక్ రెడ్డి ఇంట్లోకి ప్రవేశించారు. కౌశిక్‌రెడ్డి ఇంటిలోకి దూసుకెళ్లడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ అనుచరులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా కౌశిక్‌రెడ్డి ఇంటిలోకి దూసుకెళ్లిన అరికెపూడి గాంధీ అనుచరులు.. టమాటాలు, కోడిగుడ్లతో దాడికి చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటి దగ్గర రెండు వర్గాల అనుచరుల మధ్య తోపులాట, ఘర్షణ జరిగింది. అరికెపూడి గాంధీ అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంటిపై రాళ్లు విసరడంతో ఆయన ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకున్న గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. అయితే.. ఆయన అనుచరులు మాత్రం ఇంట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో సెక్యూరిటీ గేట్ విరిపోయింది. కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఆయన ఇంటి ముందు బైఠాయించారు అరికెపూడి గాంధీ. దమ్ముంటే ఇంటి నుంచి కౌశిక్‌రెడ్డి బయటికి రావాలని సవాల్ విసిరారు. నా ఇంటికి రాలేకపోయావ్.. నేనే నీ ఇంటికొచ్చానన్నారు అరికెపూడి గాంధీ. బయటకు రాకుండా ఇంట్లో దాక్కున్నాడని.. కౌశిక్‌రెడ్డికి దమ్మూ ధైర్యం లేదని.. ఆయనో పిరికివాడని విమర్శించారు అరికెపూడి గాంధీ. అటు.. హైటెన్షన్ పొలిటికల్ ఫైట్‌తో అప్రమత్తమైన పోలీసులు.. గాంధీని, అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

***తానేంటో రేపు చూపిస్తా..***

అరికెపూడి గాంధీ, ఆయన అనుచరుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కౌశిక్‌రెడ్డి. తన ఇంటికి గాంధీని ఆహ్వానిస్తే.. ఆయుధాలతో ఇంటిపైకి దూసుకొచ్చారని మండిపడ్డారు. అరికెపూడి గాంధీ తన హత్యకు కుట్ర చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. అరికెపూడి గాంధీకి తానేంటో రేపు చూపిస్తానంటూ కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు.

***హరీష్ రావు ఫైర్..***

కాగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండిరచారు. ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం.. అంటూ ఫైర్ అయ్యారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాళ్లు, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య అని.. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్‌లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు.

## సీపీఎం జనరల్ సెక్రటరీ,పొలిట్ బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరికి నివాళులు



**విశ్వంభర ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘనంగా కమ్యూనిస్టులు నివాళులర్పించారు. జీవితకాలం కమ్యూనిస్టు సిద్ధాం తాలకు కట్టుబడి పేదల పక్షాన దేశ స్థాయిలో గళం వినిపించిన వ్యక్తి ఏచూరి. దేశ రాజకీ యాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని నాయకులు ఈ సందర్భంగా అన్నారు. తలకొండపల్లి మాజీ ఎంపీపీ రఘు రాములు, సుధాకర్, గుత్తి బాలస్వామి, రామచం ద్రయ్య, కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మాజీ తహసీల్దార్ కొమి పై కేసు నమోదు

**విశ్వంభర, వరంగల్:** అక్రమ భూపట్టా చేసిన తహసీల్దార్ పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి తన పేరు పై ఉన్న భూమిని వేరే వాళ్ల పేరుపై పట్టా మార్పిడి చేశారని, వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు సర్వే నెం. 185/7/1 లో ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమి ఉందని, గతంలో తీసుకున్న క్రాఫ్ లోన్ కు సంబంధించి రుణమాఫీ కాలేదని, ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతులకు పీఎం కిసాన్ యోజన పథకం డబ్బులు రాలేదని స్థానిక బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించాడు. దాంతో వారు నీ పేరు పైన భూమి లేదని తెలిపారు. మీ భూమిని ఎవరికో అమ్ముకున్నారని, బ్యాంకులో తీసుకున్న క్రాప్ లోన్ డబ్బులు కట్టాల్సిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో ఖంగుతిన్న రైతు రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. రైతు బతికి ఉండగానే



చనిపోయినట్లు ధ్రువీకరణ చేసిన తహసీల్దార్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. 2023లో అజ్మీరా కోమి పర్వతగిరి తహసీల్దార్గా పనిచేశారు. ఈ క్రమంలో వడ్ల కొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు చెందిన ఎకరం 25 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన తన బంధువు ఎర్రం దూడయ్యకు అక్రమ పట్టాచేశారు. తాను బతికుండగానే చనిపోయినట్లు ధ్రువీకరించి, పట్టా చేసినందుకు అప్పటి తహసీల్దార్ కోమితో పాటు ఎర్రం దూడయ్య, సహకరిం చిన గ్రామస్తులు వెంకటేశ్వర్లు, రాజు, హప్సర్ పాషలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ విడుదల

**విశ్వంభర, హైదరాబాద్:** పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ స్టేషన్ బెయిల్పై నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలే యాదయ్య, ప్రకాశౌగౌడ్ తదితరులు గాంధీకి సంఘీభావం తెలిపారు. పోలీసులు ఇచ్చిన 41 నోటీసుకు వివరణ ఇచ్చినట్టు గాంధీ తెలిపారు. "నన్ను ఆహ్వానిస్తేనే కౌశిక్రి నివాసానికి వెళ్లా. కానీ, మా పై దాడి చేశారు. కౌశిక్ భార్య విల్లాపై నుంచి కుండీ, మొక్కలు మా కార్యకర్తలపై విసిరేశారు. 40 మంది నన్ను అడ్డుకున్నారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు కౌశిక్ ప్రయత్నించారు. నన్ను ఆంధ్రా వాడు అన్నారు. అదే భారాస విధానమైతే ఆ పార్టీ నాయకత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. లేకపోతే పార్టీ అధినేత కేసీఆర్.. కౌశిక్డిని సస్పెండ్ చేయాలి" అని గాంధీ డిమాండ్ చేశారు.

## 2 గంటల్లో 57 స్టేషన్లు చుట్టేశాడు.. మెట్రోలో ప్రయాణంతో గిన్నిస్ రికార్డు



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో (మరోసారి వార్తల్లో నిలిచింది. ఎప్పటిలా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసి కాదు.. ఓ వ్యక్తి చేసిన పనితో. అదేంటని అనుకుంటున్నారా.. అతి తక్కువ సమయంలో మెట్రో స్టేషన్లన్నీ చుట్టివచ్చారు. ఢిల్లీకి చెందిన శశాంక్ మను అనే పరిశోధకుడు హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లలోని 57 స్టేషన్ల పరిధిలో 2 గంటల 41 నిమిషాల 31 సెకన్లలో ప్రయాణించారు. దీంతో గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. ఆయన హైదరాబాద్‌లోని అన్ని మెట్రో రైలు స్టేషన్లను వేగంగా చుట్టేసి, ఈ రికార్డును సొంతం చేసుకున్నారు.గతంలో 15 గంటల 22 నిమిషాల్లో ఢిల్లీ మెట్రోలోని 286 స్టేషన్లను సందర్శించారు. 2021, ఏప్రిల్ 14న ఉదయం 5 గంటలకు మెట్రో బ్లూ లైన్ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించిన శశాంక్.. గ్రీన్ లైన్ సమీపంలో ఉన్న బ్రిగేడియర్ హోషియర్ సింగ్ స్టేషన్ వద్ద రాత్రి 8.30 గంటలకు తన మెట్రో ప్రయాణాన్ని ముగించాడు. భారతదేశంలో ప్రపంచ స్థాయి మెట్రో సదుపాయాలను తెలియజెప్పేందుకు, ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు శశాంక్ మను మెట్రో నగరాల్లో ఇలా ప్రయాణాలు చేస్తున్నారు.

## సర్వస్వం కోల్పోయి కష్టాల కడలిలో ఉన్నాం

### ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి - కేంద్రబృందంతో బాధితులు

**విశ్వంభర, ఖమ్మం:** భారీవర్షాలు, వరదలతో నష్టపోయిన ఖమ్మం జిల్లాలోని ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర విపత్తు నిర్వహణ బృందాల పర్యటన ముగిసింది. రెండోరోజూ రెండు బృందాలుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సలహాదారు కల్నల్ కేపీసింగ్ నేతృత్వంలోని కేంద్రబృందం ముగ్గురుచొప్పునరెండుబృందాలుగా జిల్లాలో పర్యటించింది.

***తమ గోడు వెళ్లబోసుకున్న బాధితులు :***

మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, బొక్కలగడ్డ ప్రకాశ్‌నగర్, మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్‌లో పర్యటించింది. మున్నేరు వరద ఉధృతితో కకావికలమైన బాధిత కాలనీల వాసులు కేంద్ర బృందం ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. వరదమిగిల్చిన కష్టాలనుఅధికారులకు వివరిస్తూకొంతమంది మహిళలు కన్నీటిపర్యంతమయ్యారు. సర్వం కోల్పోయాయమని తమను ప్రభుత్వాలే ఆదుకోవాలని గోడు వెళ్లబోసుకున్నారు.

***నష్టాన్ని అంచనా వేసిన కేంద్రబృందం :***

ఖమ్మం గ్రామీణం మండలం దానవాయిగూడెం తల్లంపాడు- తెల్దారుపల్లి,తనగంపాడు, ఖమ్మం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని రెండో బృందం పరిశీలించింది. ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ మున్నేరు వరద ఉధృతి, ప్రవాహం ఏ మేరకు వచ్చింది ఇళ్లల్లోకి ఎక్కడి వరకు వరద నిలిచిందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

***కేంద్ర బృందానికి నష్టాన్ని వివరించిన కలెక్టర్...***

భారీవర్షాలు,వరదలతో ఖమ్మం జిల్లాకు జరిగిన నష్టంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కేంద్ర బృందానికి వివరించారు. ఖమ్మంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శన ద్వారా జిల్లాకు జరిగిన నష్టాలపై వివరించారు. దెబ్బతిన్న ఇళ్లు, బాధితులకు జరిగిన నష్టం, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాలను వివరించారు. భారీ వర్షాలు, వరదల దాటికి రూ.730 కోట్లమేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి నివేదికను కేంద్ర బృందానికి అందించి ఆదుకోవాలని కోరారు.భారీ వర్షాలు, వరదల విధ్వంసాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించామని ఫొటో ప్రదర్శనలు వరద విలయం తమ కళ్లకు కట్టినట్లు అర్థమవుతుందని కేంద్ర బృందానికి నేతృత్వం వహించిన కల్నల్ కేపీ సింగ్ అభిప్రాయపడ్డారు. జిల్లాకు, రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

# సీతారాం ఏచూరి కన్నుమూత

## సంతాపం తెలిపిన రాజకీయ ప్రముఖులు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో: ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడం వల్ల తుది శ్వాస విడిచారు. దీంతో ఆయన మృతిపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్, మమతా బెనర్జీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.**

***గళం వినిపించారు : రాష్ట్రపతి ముర్ము***

సీతారాం ఏచూరి మృతిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. " ఆయన మృతిపై విచారం వ్యక్తం చేస్తున్నాను. మొదట విద్యార్థి నాయకుడిగా, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లో, పార్లమెంటేరియన్‌గా తన స్వరం వినిపించారు. నిబద్ధత ఉన్న సిద్ధాంతకర్త అయినప్పటికీ అన్ని వర్గాల్లో స్నేహితులను సంపాదించుకున్నారు. అతని కుటుంబ సభ్యులతో పాటుగా సహచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

***ఆయన మరణ వార్త నన్ను బాధించింది : ప్రధాని మోదీ***

సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి మృతిపై ప్రధానిమోదీ సంతాపంవ్యక్తం చేశారు. "సీతారాంఏచూరి మృతి నన్నుబాధించింది. వామపక్షాలలో ఆయనోగొప్ప వ్యక్తి. వామపక్షాలకు ఆయన ఓ మార్గదర్శి. సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. ఈక్లిష్ట సమయంలో నాఆలోచనలన్నీ ఆయన కుటుంబసభ్యులపైనే ఉన్నాయి." అని అన్నారు.

***భారతదేశ ఆలోచనలకు రక్షకుడు : రాహుల్‌గాంధీ***

అయితే సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. "సీతారాం ఏచూరి నాకు ఒక స్నేహితుడు. లోతైన అవగాహనతో భారతదేశ ఆలోచనలకు రక్షకుడు. ఆయనతో జరిపిన సుదీర్ఘ చర్చలను కోల్పోయాను. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పోస్ట్ చేశారు.

***సీపీఎంకు మూలస్తంభం...***

సీపీఎంకు సీతారాం ఏచారి మూలస్తంభంగా వర్ణించారు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్. "మా ఇద్దరి మధ్య మూడు దశాబ్దాల అనుబంధం ఉంది. ఆయనకు రాజకీయ రంగం అంతటా స్నేహితులు ఉన్నారు. ఆయన అత్యంత ఆకర్షణీయమైన వ్యక్తిత్వాన్ని ఎందరో మెచ్చుకున్నారు. మీరు చాలా తొందరగా మమ్మల్ని విడిచిపెట్టారు. కానీ ప్రజా జీవితాన్ని ఎనలేని సుసంపన్నం చేసుకున్నారు" అని రమేశ్ ట్వీట్ చేశారు.

***జాతీయ రాజకీయాలకు తీరని లోటు: మమతా బెనర్జీ ...***

సీతారాం ఏచూరి కన్నుమూయడం బాధాకరమని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. "ఆయన తుదిశ్వాస విడవడం జాతీయ రాజకీయాలకు తీరని లోటని నాకు తెలుసు. ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, సహచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని దీదీ పోస్ట్ పెట్టారు. సీతారాం ఏచూరి మరణం పట్ల కేరళ సీఎం పినరయి విజయన్ సంతాపం తెలిపారు. ఆయన్ను కమ్యూనిస్టు ఉద్యమంలో అసమాన నాయకుడిగా విజయన్ అభివర్ణించారు. సీతారం ఏచూరి మరణంతో ఢిల్లీలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

***ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకం: సీఎం రేవంత్***

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం ఏచూరి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారన్నారు. సీతారాం ఏచూరి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

***సంతాపం వ్యక్తం చేసిన కేసీఆర్..***

సీతారాం ఏచూరి మృతి పట్ల కేసీఆర్ సంతాపం తెలిపారు. సామ్యవాద భావాలు కలిగిన నాయకుడు సీతారాం ఏచూరి అని ఆయన మరణం భారత కార్మిక లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన విద్యార్థి నాయకుడిగా, సీపీఎం కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగారని గుర్తుకు చేసుకున్నారు. ఏచూరిసీతారాం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

***దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ..***

ప్రముఖ సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి మరణించారనే వార్త తెలిసి చాలా బాధపడ్డానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. సీతారాం ఏచూరి ప్రియమైన మిత్రుడు, చాలా ప్రభావవంతమైన, స్పష్టమైన పార్లమెంటేరియన్ అని తెలిపారు. అద్భుతమైన ప్రజావక్త అనిస్పష్టం చేశారు. అతనువ్యతిరేక రాజకీయభావజాలానికి ప్రాతినిధ్యం వహించినప్పటికీ మేము వ్యక్తిగత స్థాయిలో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నామన్నారు. కుటుంబ సభ్యులకు, ఆయన పార్టీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు.

***సంతాపం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి...***

సీతారాం మృతిపట్ల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంతాపం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం అదే పార్టీలో ఉండి పోరాడిన వ్యక్తి అని సీతారాం ఏచూరి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

***సంతాపం వ్యక్తం చేసిన తమ్మినేని వీరభద్రం..***

సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం ఘటించారు. ఆయన మరణం ఇటు పార్టీకి అటు దేశ రాజకీయాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా తెల్దారుపల్లిలోని ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఉద్యమాల్లో ఆయన ఆలోచన ఉందన్నారు. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పుడు కమ్యూనిస్టులు అవసరం ఎంతో ఉన్నా ఈ సందర్భంలో ఏచూరి చనిపోవడం దేశానికి తీరని లోటేనన్నారు.

## ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి సీతక్క

**విశ్వంభర, ములుగు:** రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్, కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్, జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్‌లను ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ములుగు జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేసి మహిళలు ఒక అప్పగిస్తామన్నారు. వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తం లో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలన్నారు.



# ఏచూరి మరణం తీరని లోటు

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విశ్వంభర అమరావతి :** వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సీతారాం ఏచూరి దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని చెప్పారు. అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన సీతారాం ఏచూరి కోలుకుంటారని భావించానని తెలిపారు. ఆయన మరణం బాధాకరమని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల ప్రాథమిక హక్కుల కోసం బలంగా పోరాడుతూ అజ్ఞాతంలోకి వెళ్లారని తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకువచ్చారని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారాన్ని అందుకున్నారని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. విదేశాంగ విధానం, ఆర్థిక అంశాలు, పారిశ్రామిక, వాణిజ్య విధానాలపై తన ఆలోచనలకు అక్షర రూపం ఇస్తూ వ్యాసాలు రాశారని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. ఎస్.ఎఫ్.ఐ. జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులుగా, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏ పదవిలో ఉన్నా ఏచూరి తన అభిప్రాయాలను సూటిగా వెల్లడించారని పవన్ కళ్యాణ్ అన్నారు. వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి అస్తమయం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి పవన్ కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురి దుర్మరణం



**విశ్వంభర, తిరుపతి :** తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో కలకడ నుంచి చెన్నైకి టమాటాల లోడ్‌తో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపుతప్పి కారుపై పడింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు అక్కడిక్కడే మరణించగా మరొకరు తీవ్రగాయాలతో బయటపడ్డారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, స్థానికులు మూడు గంటల పాటు శ్రమించి కారుపై నుంచి కంటైనర్ తొలగించి మృతదేహాలను వెలికి తీశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతులు కర్ణాటక వాసులని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు ఈ ప్రమాదంతో కనుమరహదారిలో వాహనాల రాకపోకలు స్తంభించడంతో ట్రాఫిక్ జాం ఏర్పడింది.

# ఏపీలో ఉద్యోగుల బదిలీల గడువు పొడిగింపు



**విశ్వంభర, అమరావతి :** ఏపీలో ఉద్యోగుల బదిలీల గడువును రాష్ట్రప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈనెల 15 నుంచి మరో వారం రోజుల వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 23 నుంచి బదిలీలపై నిషేధం వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఎక్సైజ్ శాఖ బదిలీల గడువును సెప్టెంబరు 30 వరకూ పొడిగించింది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను బుధవారం రద్దు చేసిన ప్రభుత్వం, అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్‌శాఖలో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. దీంతో గడువు పెంచాల్సి వచ్చింది. ఏళ్ల తరబడిగా బదిలీలకు నోచుకోని ఉద్యోగులకు ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేసింది. ఈ నెల 1 వ తేదీ నుంచి 15 వరకు బదిలీల ప్రక్రియను పూర్తిచేయాలని భావించింది. కానీ రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణంగా బదిలీల వ్యవహారం ఆలస్యమైంది. ఈ కారణంగా మరోసారి ప్రభుత్వం బదిలీల గడువును పొడిగించింది. ఏపీలో ఎన్డీయే కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో బదిలీలపై ప్రత్యేక దృష్టిని సారించింది.

## మైనర్ బాలికను గర్భవతిని చేసిన

# పాస్టర్‌కు 20ఏళ్ళ జైలుశిక్ష

**విశ్వంభర, అమరావతి :** గుంటూరు జిల్లా తుళ్లూరు మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్డ పాస్టర్‌ను దోషిగా తేల్చింది కోర్టు. బాలికను గర్భవతి చేసిన పాస్టర్ కు ఇరవై ఏళ్లు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు, ఐదో అదనపు జిల్లా జడ్జి తీర్పు వెలువరించారు. ఆరేళ్ల పాటు సాగిన విచారణలో తుది తీర్పు వెలువడింది. తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామానికి చెందిన ఎన్. కోటేశ్వరరావు (55)చర్చిలో పాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2018లో చర్చికి వచ్చిన 15 ఏళ్ల మైనర్ బాలిక పట్ల పాస్టర్ కోటేశ్వరరావు అసభ్యంగా ప్రవర్తించాడు. అంతేకాదు ఆమెను బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. జరిగిన ఘటనను ఎవరికి చెప్పులేకోలేకపోయిన బాలిక అనారోగ్యానికి గురైంది. దీంతో తల్లిదండ్రులు విజయవాడలోని పాత ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఆమె గర్భవతిగా నిర్ధారించారు. బాలికను ఆరా తీయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో తల్లిదండ్రులు పాస్టర్‌పై తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ సీహెచ్.రవిబాబు కేసు దర్యాప్తు చేపట్టి, పాస్టర్‌ను అరెస్ట్ చేశారు. ఆరేళ్ల పాటు సాగిన విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ఐదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శిక్ష విధించారు.



## గత ప్రభుత్వాల వైఫల్యంతోనే

# విజయవాడకు వరదలు

### వైఎస్ షర్మిల



**విశ్వంభర అమరావతి :** ఏపీలో వరదలకు దెబ్బ తిన్న పంటనష్టం ఎకరాకు 10వేలు కాదు..25వేల పరిహారం తక్షణం ఇవ్వాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దాపురం మండలం, కంద్రుకోట గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వైఎస్ షర్మిల ఏలేరు ఆధునీకరణపై వైఎస్ఆర్ కున్న చిత్తశుద్ధి బాబు,జగన్ లకు లేదని మండిపడ్డారు. వరద ముంపుకు మీరంటే మీరే కారణం అని ఇద్దరూ విమర్శలు చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏలేరు రైతులను నిండా ముంచిందని, వేల ఎకరాలు నీట మునిగాయని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలే అని, గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నారు. ఏలేరు మరమ్మత్తుల మీద ఎవరు దృష్టి పెట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. మరమ్మత్తులు లేక రైతులు దారుణంగా నష్టపోయారన్నారు.

**రైతుల నష్టానికి సమాధానం చెప్పాలి**

ఒక్కో రైతు ఇప్పటి వరకు 30 వేల వరకు పెట్టుబడి నష్టపోయారని, పెట్టిన పెట్టుబడి మొత్తం వరదపాలు అయిందని పేర్కొన్నారు వైఎస్ షర్మిల. ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టారని, 135 కోట్లు కూడా విడుదల చేసి పనులు కూడా మొదలు పెట్టారని,వైఎస్ఆర్ చనిపోయాక ఏలేరు ఆధునీకరణ పై ఎవరు దృష్టి పెట్టలేదని విమర్శలు గుప్పించారు.

**జగన్, బాబు ఇద్దరూ దోషులే..**

ఇప్పుడు బాబు జగన్ తప్పిదమే అంటున్నాడు..జగన్ బాబు తప్పిదం అంటున్నారు.. బాబు హయాంలో ఆధునీకరణ పనులు ఎందుకు చేయలేదు ? అని ప్రశ్నించారు. గత 10ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణపై ఇద్దరికీ పట్టింపు లేదని తేల్చి చెప్పారు.జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, తట్టెడు మట్టి కూడా తియ్యలేదన్నారు. డ్యాంలు కొట్టుకు పోతున్నా జగన్ కి పట్టింపు లేదన్నారు. నిర్లక్ష్యం ఫలితం రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల ఎకరాలకు నష్టం జరిగిందన్నారు.

**ఎకరానికి 25 వేలు ప్రకటించాలి**

చంద్రబాబు ఎకరాకు 10 వేల పరిహారం ఇస్తానన్నారని, అయితే 10 వేలు ఇస్తే ఏ మూలకు చాలుతుందో చెప్పాలన్నారు. కనీసం ఎకరాకు 25 వేల పరిహారం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఎకరాకు 4 వేల పరిహారం అని మోసం చేశాడని, జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చెయ్యొద్దన్నారు. ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంపై వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రం అంటే చిన్న చూపని ఆరోపించారు. రైతుల నష్టంపై పర్యటనకు రావాలని, రైతులకు అండగా ఉండాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# వాళ్ల పేర్లు ఎత్తడం కూడా అనవసరం: బాలకృష్ణ



**విశ్వంభర, విజయవాడ :** ఏపీలో వరదల బాధితులకు టాలీవుడ్ ఆపన్న హస్తం అందిస్తోన్న సంగతి తెలిసిందే. విజయవాడలో ముంపు బాధితులకు సినీ ప్రముఖులు భారీ విరాళాలు ప్రకటించారు. నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు, సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, విష్వక్సేన్ రూ.5 లక్షలు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా ప్రకటించారు. కాగా, ఈ విరాళం తాలూకు చెక్ లు అందించేందుకు బాలయ్య, సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్ నేడు హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో బాలకృష్ణను మీడియా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఏపీలో వరదలు ప్రభుత్వ సృష్టి అని చెబుతున్నారని, ఇంతకంటే హాస్యాస్పదం ఉంటుందా? అని బాలయ్య వ్యాఖ్యానించారు. వరదలపై లేనిపోని రచ్చ చేశారని, వాళ్ల పేర్లు ఎత్తడం కూడా అనవసరమని అన్నారు. ఇంతకుమించి దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. ఏపీలో వరద బాధితుల పరిస్థితి చూసి చలించిపోయి తాము విరాళాలు ప్రకటించామని, ఆ విరాళాన్ని ప్రభుత్వానికి అందించేందుకు నేడు రాష్ట్రానికి వచ్చామని బాలకృష్ణ వెల్లడించారు. యువ నటులు సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్ వంటి వారు విరాళాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం అని వివరించారు. గతంలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు నందమూరి తారకరామారావు గారు ప్రజల కోసం జోలె పట్టారని బాలకృష్ణ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒక ప్రాంతంలో విపత్తు సంభవిస్తే, అన్ని ప్రాంతాల వారిని ఏకం చేసి ఎన్టీఆర్ సాయపడేవారని వివరించారు.

# ప్రకాశం బ్యారేజీలో బోట్లు తొలగింపు ప్రక్రియ వేగవంతం



**విశ్వంభర, అమరావతి :** ప్రకాశం బ్యారేజీ వద్ద ఇరుక్కుపోయిన బోట్ల తొలగింపునకు జలవనరుల శాఖ అధికారులు అండర్ వాటర్ ఆపరేషన్ ప్రక్రియ మాడు రోజులుగా కొనసాగుతోంది. అండర్ వాటర్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. 12 అడుగుల నీటి లోపలకు వెళ్లి పడవలను స్కూబా టీం కత్తిరిస్తోంది. ఒక్కొక్క పడవ 40 టన్నుల బరువు ఉండడంతో కట్ చేసేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. ఈ రోజు సాయంత్రానికి పొడవైన ముక్కలు ముక్కలుగా చేసి పైకి తీసే అవకాశం ఉంది. ఈ బోట్ల తొలగింపునకు ముందే ఇంజనీర్లు నాలుగు ప్లాన్లను రూపొందించుకున్నారు. అందులో మొదటి ప్లాన్ అయిన.. క్రేన్ల సాయంతో పైకి తీసే ప్రయత్నం విఫలమైంది. దీంతో తదుపరి చర్యలపై సమాలోచన చేశారు. చివరికి నాలుగో ప్లాన్‌గా ఉన్న అండర్ వాటర్ ఆపరేషన్ మేలు అనే నిర్ణయానికి వచ్చారు. ఈ ప్లాన్ అమలుకు గానను.. విశాఖపట్నం నుంచి సీ లయన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి నిపుణులను రప్పించారు. కంపెనీ ప్రతినిధి సూర్య అక్షిత్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది డైవర్లు బుధవారం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని బోట్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి బెకమ్ కంపెనీకి సంబంధించిన ప్రాజెక్టు వర్కులను సీ లయన్ చేస్తుంటుంది కాబట్టి అండర్ వాటర్ ఆపరేషన్‌ను ఈ రెండు సంస్థలు సంయుక్తంగా చేపట్టాయి. ఈ సంస్థ నుంచి వచ్చిన నిపుణులు ముందుగా బోట్ల వద్ద సర్వే చేశారు.

అనంతరం ఇద్దరు డైవర్లు ఆక్సిజన్ సిలిండర్లతో నీళ్లలోకి దిగి బోట్ల కింది భాగంలో పరిస్థితిని అంచనా వేశారు. బ్యారేజీ 67వ నంబరు గేటు దగ్గర రెండు బోట్లు పైకి కనిపిస్తున్నాయి. ఈ రెండింటికీ అడుగు భాగాన మరో బోటు ఉందని సీ లయన్ డైవర్లు గుర్తించారు. డైవర్లు.. నీళ్లలో 10 నుంచి 12 అడుగుల లోతుకి వెళ్లడంతో బోటును గుర్తించారు. అనంతరం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నీళ్లలో సర్వే చేసి ఆపై ఆపరేషన్ మొదలు పెట్టారు. ఒక్కో బోటు కటింగ్ పూర్తికావడానికి కనీసం రెండు రోజుల సమయం పడుతుందని భావిస్తున్నారు.

# గోదావరి ఉగ్రరూపం

### నీట మునిగిన లంక గ్రామాలు



**విశ్వంభర, అమరావతి :** కోనసీమలో గోదావరి వరద ఉగ్రరూపం దాల్చుతోంది. నెలరోజుల వ్యవధిలో మూడు సార్లు గోదావరికి వరద ముంచెత్తడంతో లంక ప్రజలు బెంబేలె త్తిపోతున్నారు. కోనసీమలో ప్రధాన నదులైన వృద్ధ గౌతమి, వశిష్ట వైనతేయ గోదావరి పాయలకు వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటితో కోనసీమలో నదులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే కోనసీమలో దాదాపు 60 లంక గ్రామాల ప్రజలు పునరావాసం కోసం జిల్లా అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఏ క్షణాన వరద ముంచెత్తుతుందో అనే భయంతో పీడిస్తోంది. లంక గ్రామాల ప్రజలతోపాటు లోతట్టు ప్రాంతాలవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లా కలెక్టర్ మహేష్ కునార్, అమలాపురం ఆర్డీవో కోనసీమ జిల్లాలో అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలకు హై అలెర్ట్ ప్రకటించారు. కోనసీమ జిల్లాలో అన్ని తహశీల్దార్ కార్యాలయాలను ఇప్పటికే వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓలు సంకేతాలు పంపారు.

**ఏటిగట్లను తాకిన ప్రవాహం..!**

ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయగా గోదావరి వరద కోనసీమలో అన్ని ఏటి గట్లను తాకేసింది. పల్లప్రాంతాలు జలమయమయ్యాయి. వరద ప్రభావంతో కోనసీమలో మేజరు, మైనరు కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. రాజోలు నియోజకవర్గంలోని అప్పనారామునిలంక – టెకిశెట్టిపాలెం ఉన్న నదీపాయపై ఉన్న వంతెన చుట్టూ.. కొత్తలంక కాజ్‌వే పైకి వరదనీరు చేరి.. రాకపోకలు నిలిచిపోయాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్‌వే పైకి వరద నీరు చేరింది. రాజోలు పరిధిలో ఏటి గట్లు బలహీనంగా ఉన్నచోట ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. మలికిపురం మండలం పెద్దతిప్ప, సఖినేటిపల్లి వద్ద వరద నీరు వెనక్కి రాకుండా ఇసుక బస్తాలు ఉంచారు. కాజ్ వేలు నీటమునిగి పడవలను ఏర్పాటు చేశారు. గోదావరి నది పాయలు మరింత జోరుగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. జనం పడవలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు. పంటలు నీటమునిగాయి. లంక భూముల్లో ఉన్న పశువులను గట్టుపైకి చేర్చారు.

**ఇంకా ముంపే..!**

కోనసీమ జిల్లా ఇంకా వరద ముప్పులోనే ఉంది. పలు లంక గ్రామాలు ఇంకా ముంపులోనే చిక్కుకున్నాయి. నాలుగు రోజులుగా వరద నీటిలోనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లను వదిలి వెళ్లలేక, పునరావాస కేంద్రాల్లో ఉండలేక అంతులేని అవేదనలో లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. పంట పొలాలు దెబ్బతినడంతో భారీగా ఆస్తినష్టం సంభవించింది. వరద ఉద్ధృతి తగ్గేందుకు మరో మూడు నాలుగు రోజులు పట్టే అవకాశం ఉంది. వరద నీటితో పాటు ఇళ్ల లోకి పాములు, అపరిశుభ్ర వాతావరణంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బయటి ప్రపంచానికి రావడానికి పడవలు లేక అల్లాడుతున్నట్లు వాపోయారు.అప్పనరామునిలంక, కనకాయలంక, పెదలంక, రామరాజులంక,టెకిశెట్టిపాలెం, సఖినేటి పల్లి లంక గ్రామాల ప్రజలు వరద గుప్పిట చిక్కుకున్నాయి.



# యానాంలో అద్భుత దృశ్యం

**విశ్వంభర, యానాం :** ఆకాశంలో ఏవైనా మార్పులు జరిగినా ఎలాంటి కొత్తదనం కనిపించినా సాధారణంగా ఆశ్చర్యం కలిగిస్తూ ఉంటుంది. కొన్ని చూసినప్పుడు ప్రకృతిలో ఇంతకు మించిన అందమైన దృశ్యం ఉంటుందా అని అనిపించక మానదు. ఇదే తరహాలో కాకినాడ జిల్లా కేంద్రపాలితం ప్రాంతమైన యానాంలోని రాజీవ్ బీచ్ వద్ద గురువారం సాయంత్రం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సంధ్యాకాల సమయంలో ఓవైపు ముదురు గోధుమ వర్ణంలో వడివడిగా సముద్రం వైపు పరుగులు పెడుతున్న గౌతమీ గోదావరి, ఆకాశంలో అస్తమించే సూర్యుడు తిలకం దిద్దినట్టు మరోవైపు. ఈ దృశ్యం సందర్శకులను, ప్రకృతి ప్రేమికులను కట్టిపడేసింది. గోదావరి ప్రవాహం వీక్షించేందుకు వచ్చిన వారంతా ఆకాశంలో ఏర్పడిన ఈ దృశ్యాన్ని చూసి ఆశ్చర్య చకితులయ్యారు. ప్రకృతి నడుమ కనువిందు చేసిన ఈ సుందర దృశ్యాలను వెంటనే తమ సెల్ ఫోన్‌లలో ఆ దృశ్యాలను బంధించారు. ఇది చూసిన ప్రతి ఒక్కరూ వావ్ అంటున్నారు.

# మళ్లీ శ్రీశైలం గేట్లు ఎత్తివేత ..



**విశ్వంభర, శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. స్పిల్‌వే ద్వారా 55,782 క్యూసెక్కులు. ఎగువ నుంచి 1.38 లక్షల క్యూసెక్కులు నీరు వస్తుండడంతో శ్రీశైలం 2 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.60 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది. గరిష్ఠ నీటినిల్వ 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 213.40 టీఎంసీల వరకు నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 68,235 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి నది నిలకడగా కొనసాగుతుంది. ఈ ఆనకట్ట వద్ద 15.30 అడుగుల నీటిమట్టం ఉంది. సముద్రంలోకి 15.24 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నామని వివరించారు.

# సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విశ్వంభర, అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేడు లేఖ రాశారు. మంగళగిరిలోని తన నివాసాన్ని ఇకపై క్యాంపు కార్యాలయంగానూ ఉపయోగించుకుంటానని వెల్లడించారు. అందుకే, విజయవాడలో కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని, ఫర్నిచర్, ఇతర సామగ్రి సహా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. విజయవాడలో ఎంతో విశాలమైన క్యాంపు కార్యాలయాన్ని తనకు కేటాయించడం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇకపై మంగళగిరిలోని నివాసం నుంచే కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నందున, విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తున్నానని జనసేనాని వివరణ ఇచ్చారు.



సౌత్ కొరియాను చిత్తు చేసి

# సెమీస్‌కు దూసుకెళ్లిన భారత హాకీ జట్టు



**విశ్వంభర, క్రీడావిభాగం :** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. చైనా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గురువారం దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో 3-1తో సత్తాచాటి సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ టోర్నీలో భారత జట్టుకు ఇది వరుసగా నాలుగో విజయం. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు చైనాను 3-0తో ఓడించిన భారత్, రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5-1తో చిత్తు చేసింది. ఇక బుధవారం జరిగిన మూడో మ్యాచ్‌లో మలేషియాపై సంచలన ప్రదర్శన చేసింది. 8-1 తేడాతో మలేసియాను మట్టికరిపించింది. అదే జోరును దక్షిణకొరియాపై కూడా కొనసాగించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రెండు గోల్స్‌తో విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. అయితే భారత్ ఖాతా తెరిచింది మాత్రం అరైజీత్ సింగ్ హుందాల్. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటికే ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి అతను బంతిని పంపాడు. 8వ నిమిషంలోనే గోల్ సాధించి సత్తాచాటాడు. ఒక్క నిమిషం వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ కొట్టి భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 43వ నిమిషంలో హర్మన్ మరో గోల్ సాధించాడు. మరోవైపు ప్రత్యర్థి జట్టు 30 నిమిషంలో ఖాతా తెరిచింది. జిహున్ యాంగ్ పెనాల్టీ కార్నర్ మీదుగా గోల్ కొట్టాడు. కాగా, భారత్ తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో శనివారం తలపడనుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరు జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

# వరల్డ్ కప్ ఫైనల్‌కు మను భాకర్ దూరం

**విశ్వంభర, క్రీడావిభాగం :** అక్టోబర్ 13 నుంచి 18 వరకు దేశ రాజధానిలో దిల్లీలో జరగనున్న ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ ఫైనల్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ టోర్నీకి ఒలింపిక్ డబుల్ గోల్డ్ మెడలిస్ట్ మను బాకర్ దూరంగా ఉండనుంది. తాజాగా ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్ కోసం నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(NRAI) భారత జట్టును ప్రకటించింది. 23 మంది సభ్యులతో కూడిన టీమ్ జాబితాను విడుదల చేసింది. ఇందులో మను బాకర్ పేరు లేదు. పారిస్ ఒలింపిక్స్ 2024లో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన మను బాకర్ వచ్చే మూడు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలనుకుంది. అందుకే మనును ఈ టోర్నీకి సెలెక్ట్ చేయలేదని తెలిసింది. రిథమ్ సాంగ్వాన్ (ఉమెన్ 10 మీ ఎయిర్ పిస్టల్, 25 మీ పిస్టల్), సోనమ్ ఉత్తమ్ మస్కర్ (ఉమెన్స్ 10 మీ ఎయిర్ రైఫిల్), దివ్యాంశ్ సింగ్ పన్వార్ (మెన్స్ 10 మీ ఎయిర్ రైఫిల్), గనేమత్ సెఖోన్ (మహిళల స్కీట్) ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ ఫైనల్‌కు డెరెక్ట్‌గా సెలెక్ట్ అయ్యారు. మిగతా షూటర్లను మాత్రం ఒలింపిక్ ట్రయల్స్‌లో ర్యాంకింగ్స్ ఆధారంగా తీసుకున్నారు.



# ఇషాన్ సంచలన ఇన్నింగ్స్

**విశ్వంభర, క్రీడావిభాగం:** దేశవాళీలో ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీలో యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ శతకంతో చెలరేగాడు. అనంతపురం వేదికగా ఇండియా-బీతో జరుగుతున్న మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. 120 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో విజృంభిస్తున్నాడు. గాయం కారణంగా దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌కు దూరమైన ఇషాన్ కిషన్ రెండో రౌండ్‌లో ఇండియా-సీ తరఫున బరిలోకి దిగాడు. కుదురుకున్న సహచరులు స్వల్పవ్యవధిలోనే వరుసగా వెనుదిరిగి.. ప్రత్యర్థి పైచేయి సాధిస్తున్న తరుణంలో క్రీజులోకి అడుగుపెట్టిన ఇషాన్ కిషన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో విజృంభించాడు. 48 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఆ తర్వాత కాస్త స్పీడ్ తగ్గించినా నిలకడగా పరుగులు సాధించి మూడంకెల స్కోరు అందుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ మొదట ఇండియా-డీ జట్టుకు ఎంపికయ్యాడు. కానీ బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అతను గాయపడ్డాడని, ఇషాన్ స్థానంలో సంజు శాంసన్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు సెలక్ట్ అయిన ఆటగాళ్లు జట్లను వీడటంతో మంగళవారం అప్‌డేటెడ్ టీమ్స్ జాబితాను విడుదల చేసింది. దీనిలో ఇషాన్ కిషన్ పేరు లేదు. కానీ అతను సీ జట్టు తరఫున ఇవాళ బరిలోకి దిగాడు. కాగా, టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా-సీకి ఆదిలోనే చుక్కెదురైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. పరుగు కోసం ప్రయత్నిస్తూ రుతురాజ్ చీలమండలానికి గాయమైంది. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రజత్ పటిదార్ (40; 67 బంతుల్లో, 8 ఫోర్లు) మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (43; 75 బంతుల్లో, 8 ఫోర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. అయితే వీరిద్దరు అర్ధశతకాల చేరువవుతున్న క్రమంలో ముకేశ్ కుమార్, నవదీప్ సైని చెరో వికెట్ తీసి దెబ్బకొట్టారు. దీంతో ఒక్క పరుగు వ్యవధిలోనే పటిదార్, సుదర్శన్ వెనుదిరిగారు. ఈ స్థితిలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. ఇంద్రజిత్ (62 నాటౌట్; 123 బంతుల్లో, 6 ఫోర్లు) స్కోరుబోర్డు ముందుకు నడిపిస్తున్నాడు. ప్రస్తుతం ఇండియా-సీ 64 ఓవర్లకు 272/2 స్కోరు చేసింది.

# సచిన్ అరుదైన రికార్డుకు 58 పరుగుల దూరంలో కోహ్లీ!

**విశ్వంభర, క్రీడావిభాగం:** క్రికెట్‌లో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కొన్ని అద్భుత రికార్డులను నెలకొల్పారు. వాటిలో కొన్ని ఇప్పటికే బ్రేక్ అయ్యాయి. మరికొన్ని మాత్రం ఎప్పటికీ పదిలంగా ఉండేలా ఉన్నాయి. అందులో 100 అంతర్జాతీయ శతకాలు. వర్తమాన క్రికెటర్లలో విరాట్ కోహ్లీ మాత్రమే 80 సెంచరీలతో సచిన్ రికార్డుకు దగ్గరగా ఉన్నాడు. 35 ఏళ్ల విరాట్ ఫిట్‌గా ఉంటే మరో రెండుమూడేళ్లు క్రికెట్‌లో కొనసాగుతాడు. పైగా ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పేశాడు. వన్డే, టెస్టు ఫార్మాట్‌లు మాత్రమే ఆడతాడు. మిగతా 20 శతకాలు ఈ రెండు ఫార్మాట్ల ద్వారా చేయాల్సి ఉంటుంది. ఇది కొంచెం కష్టం అనే చెప్పాలి. అయితే, 147 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో తొలిసారి విరాట్ కోహ్లీ ఓ అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. మరో 58 పరుగులు చేస్తే క్రికెట్ గాడ్ సచిన్ నెలకొల్పిన ఈ రికార్డును అధిగమిస్తాడు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌లో రన్‌మెషిన్ ఈ రికార్డును అందుకునే అవకాశం ఉంది.



**ఆ రికార్డు ఏంటంటే..**

అంతర్జాతీయ క్రికెట్‌లో 27వేల పరుగులు పూర్తి చేసేందుకు కోహ్లీకి 58 పరుగులు అవసరం. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 27వేల పరుగులు చేసిన రికార్డు సచిన్ పేరిట ఉంది. లిటిల్ మాస్టర్ ఈ రికార్డును 623 ఇన్నింగ్స్‌లో (226 టెస్టు ఇన్నింగ్స్‌లు, 396 వన్డే ఇన్నింగ్స్‌లు, ఒక టీ20 ఇన్నింగ్స్) అందుకున్నాడు. ఇక కోహ్లీ ఇప్పటివరకు మూడు ఫార్మాట్‌లలో కలిపి 591 ఇన్నింగ్స్‌లు ఆడి 26,942 పరుగులు చేశాడు. అతడు తన తదుపరి ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 58 పరుగులు సాధించగలిగితే, 600 కంటే తక్కువ ఇన్నింగ్స్‌లలో 27వేల పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా అవతరిస్తాడు. కాగా, ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్‌తో పాటు ఆస్ట్రేలియాకు చెందిన రికీ పాంటింగ్, శ్రీలంకకు చెందిన కుమార సంగక్కర అంతర్జాతీయ క్రికెట్‌లో 27వేల పరుగులకు పైగా సాధించారు.

# ఏడాదంతా క్రికెట్ ఆడిస్తాం

## మార్పు మొదలైంది

- హెచ్‌సీఏ ఇంటర్ స్కూల్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో జగన్‌మోహన్ రావు కీలక వ్యాఖ్యలు
- విజేతకు ట్రోఫీ ప్రదానం చేసిన జగన్ మోహన్ రావు, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్
- ఔత్సాహిక క్రికెటర్లను హెచ్‌సీఏ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది: సెక్రటరీ దేవ్‌రాజ్



**విశ్వంభర, హైదరాబాద్:** వర్ధమాన క్రికెటర్ల నైపుణ్యాలను గుర్తించేందుకు గతనెల 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్న హెచ్‌సీఏ అండర్-16 ఇంటర్ స్కూల్స్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నీలో మొత్తం 177 జట్లు పాల్గొన్నాయి. గురువారం కీసరలోని స్టంప్స్ క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్లో గౌతమ్ జూనియర్ కాలేజ్ (జీడిమెట్ల) 62 పరుగుల తేడాతో గెలిచింది. విజేత, రన్నరప్ జట్లకు హెచ్‌సీఏ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు, భారత జట్టు మాజీ పేసర్ వెంకటేష్ ప్రసాద్, హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ కలిసి ట్రోఫీలు ప్రదానం చేశారు.

మార్పు మొదలైంది: జగన్‌మోహన్ రావు

ఈ సందర్భంగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తమ అపెక్స్ కౌన్సిల్ బాధ్యతలు చేపట్టాక మార్పు మొదలైందని చెప్పారు. గతంలో ప్లేట్ గ్రూప్‌లోని హైదరాబాద్ రంజీ జట్టు తిరిగి ఎలైట్ విభాగంలోకి వచ్చిందని, తాజాగా ఏడేళ్ల తర్వాత హైదరాబాద్ టీమ్ ఆలిండియా బుచ్చిబాబు ట్రోఫీ గెలిచిందని చెప్పారు. సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించామని, ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్, ఉమెన్ లీగ్, ఇప్పుడు స్కూల్ లీగ్ నిర్వహించామని ఉటంకించారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి భవిష్యత్‌లో మరిన్ని టోర్నమెంట్ లు నిర్వహిస్తామని జగన్‌మోహన్ రావు వెల్లడించారు. అనంతరం కార్యదర్శి దేవ్‌రాజ్ మాట్లాడుతూ తమ కార్యవర్గం హెచ్‌సీఏలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఔత్సాహిక క్రికెటర్లను ప్రోత్సహించడం తప్ప తమ కార్యవర్గానికి మరో ఎజెండా లేదని ఆయన చెప్పారు.

**సంక్షిప్త స్కోర్లు :** గౌతమ్ జూనియర్ కాలేజ్ 40 .4 ఓవర్లకు 175 / 10, పీ చరన్‌తేజ 96 నాటౌట్, జీ ఆధిత్య 3/32. డీపీఎస్ నాచారం - 45 .4 ఓవర్లకు 113 / 10, రియాన్ష్ శర్మ 41, పీ వరుణ్ 3/19.

# కివీస్-అఫ్గాన్ నాలుగో రోజు ఆట రద్దు

**విశ్వంభర, క్రీడావిభాగం:** అఫ్గానిస్థాన్ అభిమానుల ఆశలకు వరుణుడు మరోసారి నీళ్లు చల్లాడు. నొయిడా వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు నాలుగో రోజు ఆట కూడా రద్దయింది. కనీసం టాస్ కూడా వేసే పరిస్థితి కనిపించట్లేదు. రేపు కూడా ఆట జరగడం అనుమానమే అనిపిస్తోంది. మైదానంలోని ప్రతికూల పరిస్థితులతో మొదటి రెండు రోజులు ఆట కొనసాగని విషయం తెలిసిందే. ఇక మూడో రోజు వర్షం కారణంగా రద్దు అయ్యింది. మంగళవారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో నిన్నటి ఆటకు అంతరాయం కలిగింది. అయితే గురువారం కూడా వాన కష్టాలు కొనసాగాయి. ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచారు. ఇవాళ ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. శుక్రవారం కూడా ఆట రద్దయ్యే పరిస్థితి ఉందని అఫిషియల్ బ్రాడ్‌కాస్టర్ ఆండ్రూ లియోనార్డ్ అన్నారు. ''వర్షం కారణంగా ఈ రోజు ఆట పూర్తిగా రద్దయింది. ఇక రేపు తిరిగొస్తాం. అయితే వాస్తవానికి రేపు కూడా ఆట జరిగే అవకాశం లేదు. రేపు ఉదయం చాలా త్వరగా మ్యాచ్‌ను వదిలేయడం తప్ప మరో మార్గం లేదనిపిస్తోంది. 2500 టెస్టుల సుదీర్ఘ చరిత్రలో బంతి పడకుండా మ్యాచ్ రద్దయిన ఎనిమిదో మ్యాచ్‌గా ఇది చరిత్రలో నిలుస్తుందని భావిస్తున్నా. వారం రోజులుగా ఇక్కడ 12 సెంటీమీటర్ల వర్షం కురుస్తోంది'' అని లియోనార్డ్ పేర్కొన్నారు. టెస్టు ఫార్మాట్ ఆడే అవకాశాలను తక్కువగా పొందుతున్న అఫ్గానిస్థాన్‌కు ఇది చేదు వార్తే. న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థిని తమ జట్టును ఎదుర్కొనే తీరును చూడాలనుకున్న అఫ్గాన్ అభిమానులకు వరుణుడు వరుసగా షాక్‌లు ఇస్తున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌కు నిరాశలో ఉంది. అఫ్గానిస్థాన్ మ్యాచ్‌తో ఉపఖండ్ పిచ్‌లపై మరింత అనుభవం పెంచుకోవాలనుకున్న కివీస్‌కు చుక్కెదురైంది. శ్రీలంక పర్యటనలో సెప్టెంబర్ 18 నుంచి న్యూజిలాండ్ రెండు టెస్టులు ఆడనుంది. ఆ తర్వాత భారత్ పర్యటనలో అక్టోబర్ 16 నుంచి మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా, మైదానంలో సరైన వసతులు లేకపోవడంతో తీవ్ర విమర్శలకు ఎదుర్కొన్న బీసీసీఐ.. నొయిడా మైదానానికి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం నుంచి అదనపు కవర్లు తెప్పించింది.



# కోహ్లీపై రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు

**విశ్వంభర, క్రీడావిభాగం :** టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీపై ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత టెస్టు క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించాడని కొనియాడాడు. పెద్ద వేదికలపై టీమిండియా బ్యాటర్లు భయపడరని, విదేశాల్లో సవాలైన పరిస్థితుల్లో వాళ్లు సాధించిన విజయాలే దానికి ఉదాహరణ అని పాంటింగ్ పేర్కొన్నాడు. అలాగే భారత మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్‌ను పాంటింగ్ కొనియాడాడు. కోహ్లీ టెస్టు కెప్టెన్సీలో టీమిండియా 68 మ్యాచ్‌ల్లో 40 మ్యాచ్‌లు గెలిచింది. 17 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. 11 టెస్టులను డ్రాగా ముగించింది. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలుచుకున్న తొలి జట్టుగా కోహ్లీ సారథ్యంలోనే భారత్ ఘనత సాధించింది. ఆసీస్‌తో పాటు ఇతర దేశాల్లోనూ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా చిరస్మరణీయ విజయాలు అందుకుంది. కోహ్లీ దూకుడైన కెప్టెన్సీతో జట్టులో ఆత్మవిశ్వాసం నింపాడు. అతని గైర్హాజరీలోనూ అదే దూకుడుతో టీమిండియా విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి. 2020-21 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్టు అనంతరం కోహ్లీ భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. తన కుమార్తె వామిక జన్మించిన కారణంతో కోహ్లీ ఇండియాకు తిరిగొచ్చాడు. అజింక్య రహానె కెప్టెన్సీలో, సీనియర్ ఆటగాళ్లు గాయాలతో దూరమైనా టీమిండియా సిరీస్‌ను 2-1తో గెలిచింది. ఈ విజయాలను గుర్తు చేస్తూ పాంటింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ''కోహ్లీ కెప్టెన్సీ ప్రారంభం రోజుల్లోకి వెళ్తే.. అతను క్రికెట్‌ను మలుపు తిప్పడంలో ప్రధాన పాత్ర పోషించాడు. రాహుల్ ద్రవిడ్ గత కొన్నాళ్ళుగా దాన్ని కొనసాగించాడు. జట్టులో కోహ్లీ ప్రభావం గొప్పగా ఉంటుంది. టీమిండియాకు స్టార్ ప్లేయర్లు ఉన్నారు. వాళ్లు గబ్బాలో విజయం సాధించారు. అది గాలివాటం కాదు. విదేశీ పరిస్థితులను వాళ్ల బ్యాటర్లు చక్కగా అర్థం చేసుకున్నారు'' ''గబ్బాలో, ఓవల్‌లో విజయాలతో వాళ్లు నిర్భయంగా ఉన్నారని అనుకోవట్లేదు. అది సెలక్షన్ వల్ల జరిగింది. వాళ్ళు పెద్ద వేదికలపై ఇక భయపడరు. వాళ్ల ఫాస్ట్ బౌలింగ్ లోతు గొప్పగా ఉంది. గత ఆరు-ఏడేళ్లలో వాళ్ల నాయకత్వం బాగుంది. గత



పదేళ్లలో ఐపీఎల్ అనుభవంతో నేను ఓ విషయాన్ని గమనించా. ఒత్తిడితో ఉండే ఐపీఎల్‌లో యువకులు భయం లేకుండా ధైర్యంగా ఆడుతున్నారు. వాళ్లకు అది ప్రపంచకప్ లాంటిది. దూకుడుగా ఆడే స్ట్రోక్ ప్లేయర్లు ఉన్నారు. వాళ్లు వైఫల్యానికి భయపడరు'' అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.




# వివో నుంచి కొత్త ఫోన్

**విశ్వంభర, బిజినెస్ :** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో గురువారం భారతీయ మార్కెట్ లో టీ3 సిరీస్ లో కొత్త ఫోన్ లాంచ్ చేసింది. వివో టీ3 అల్ట్రా 5G పేరుతో ఈ ఫోన్ విడుదలైంది. ఐపీ68 వాటర్ అండ్ డస్ట్ రెసిస్టన్స్ రేటింగ్, 3డీ కర్వ్ 1.5కే అమోలెడ్ డిస్ప్లే, మీడియాటెక్ డైమెన్సిటీ 9200+ చిప్సెట్, 24జిబి వరకు ర్యామ్ వంటి ఫీచర్లతో ఈ ఫోన్ లాంచ్ అయ్యింది. ఓసారి వివో టీ3 అల్ట్రా 5జీ యొక్క ధర, సేల్ వివరాలు మరియు పూర్తి స్పెసిఫికేషన్స్ ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**వివో టీ3 అల్ట్రా 5G ధర, సేల్ వివరాలు**

వివో టీ3 అల్ట్రా 5G స్మార్ట్‌ఫోన్ భారతీయ మార్కెట్ లో 3 వేరియంట్స్ లో లాంచ్ అయ్యింది. వాటి ధరలు ఎలా ఎన్నాయో తెలుసుకుందాం. 8జిబి ర్యామ్ + 128జిబి స్టోరేజీ వేరియంట్ ధరను రూ.31,999 గా పెట్టారు. 8జిబి ర్యామ్ + 256జిబి మిడ్ వేరియంట్ ధరను రూ.33,999 గా పెట్టారు. 12జిబి ర్యామ్ + 256జిబి స్టోరేజీ టాప్ మోడల్ ధరను రూ.35,999 గా నిర్ణయించారు.

లాంచ్ ఆఫర్ లో భాగంగా, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్ కార్డ్ ట్రాన్సాక్షన్స్ పై రూ.3,000 డిస్కౌంట్ అందిస్తున్నారు. అలాగే పాత ఫోన్ మార్పు ద్వారా రూ.3,000 ఎక్స్‌చేంజ్ బోనస్ కూడా లభిస్తుంది. అయితే బ్యాంక్ ఆఫర్ లేదా ఎక్స్‌చేంజ్ లో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

సెప్టెంబర్ 19న రాత్రి 7 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, ఆన్‌లైన్ ఈ-స్టోర్, ఇతర రిటైల్ స్టోర్స్ ద్వారా ఈ ఫోన్ సేల్‌కి వస్తుంది.

వివో టీ3 అల్ట్రా 5G స్మార్ట్‌ఫోన్ ఫారెస్ట్ గ్రీన్ మరియు లునార్ గ్రే కలర్ ఆప్షన్స్ లో లభిస్తుంది.

**వివో టీ3 అల్ట్రా 5G స్పెసిఫికేషన్స్**

**డిస్ప్లే:** వివో టీ3 అల్ట్రాలో 6.78-ఇంచ్ 3డీ కర్వ్డ్ 1.5కే అమోలెడ్ స్క్రీన్, 4500 నిట్స్ పీక్ బ్రైట్నెస్, 2800*1260 పిక్సెల్స్ రెజుల్యూషన్, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, పీ3 సినిమా గ్రేడ్ కలర్ గ్యామట్, 8000000:1 కాంట్రాస్ట్ రేషియో, హెచ్డీఆర్ 10+ ఉన్నాయి.

**ప్రాసెసర్:** వివో టీ3 అల్ట్రాలో మీడియాటెక్ డైమెన్సిటీ 9200+ చిప్సెట్ వాడారు. ఇది 4 నానోమీటర్ ఫ్యాబ్రికేషన్స్ పై తయారైంది. 91మొబైల్స్ చేసిన టెస్ట్ లో అంటుటు స్కోర్ 14,45,926 గా ఉంది. అయితే వివో మాత్రం, అంటుటు ప్లాట్ఫామ్ పై స్కోర్ 16,09,257 గా నమోదైందని తెలిపింది.

**ర్యామ్, స్టోరేజీ:** వివో టీ3 అల్ట్రా స్మార్ట్‌ఫోన్ 12జిబి వరకు ర్యామ్, 256జిబి వరకు స్టోరేజీని ఆఫర్ చేస్తుంది. ఈ ఫోన్ లో 12జిబి వర్చువల్ ర్యామ్ కూడా ఉంటుంది. దీంతో యూజర్‌కి గరిష్టంగా 24జిబి వరకు ర్యామ్ పవర్ లభిస్తుంది.

**కెమెరా:** వివో టీ3 అల్ట్రాలో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ఇందులో 50ఎంపి సోని ఐఎంఎక్స్921 ఓఐఎస్ ప్రైమరీ కెమెరా, 8ఎంపి అల్ట్రావైడ్ లెన్స్ ఉన్నాయి. సెల్ఫీస్, వీడియో కాల్స్ కోసం ఈ ఫోన్ లో 50ఎంపి గ్రూప్ సెల్ఫీ కెమెరా ఉంది. ఇది ఆటోఫోకస్, ఏఐ ఫేసియల్ కలరింగ్ టెక్నాలజీతో వచ్చింది.

బ్యాటరీ, చార్జింగ్: వివో టీ3 అల్ట్రాలో పవర్ బ్యాకప్ కోసం 5500 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇది 80 వాట్ ఫాస్ట్ చార్జింగ్ కి సపోర్ట్ చేస్తుంది.

**కనెక్టివిటీ:** వివో టీ3 అల్ట్రాలో డ్యూయల్ సిమ్, 5జీ, 4జీ, బ్లూటూత్ 5.3, వై-ఫై 6 వంటి ఆప్షన్స్ ఉన్నాయి.

**ఇతర ఫీచర్లు:** వివో టీ3 అల్ట్రా డివైజ్ ఐపీ68 వాటర్ అండ్ డస్ట్ రెసిస్టన్స్ రేటింగ్, ఇన్-డిస్ప్లే ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఉన్నాయి.

# మొదటి సినిమాకు దిమ్మతిరిగే రెమ్యునరేషన్

**విశ్వంభర, సినిమా :** నందమూరి నటసింహం బాలకృష్ణ వారసుడు వచ్చేస్తున్నాడు. నందమూరి మోక్షజ్ఞ హీరోగా ఎప్పుడెప్పుడు ఎంట్రీ ఇస్తాడా అని నందమూరి ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇక టైం వచ్చింది.. మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే మోక్షజ్ఞా లుక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవలే మోక్షజ్ఞ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. స్టార్ హీరోలను బీట్ చేసే స్టన్నింగ్ లుక్‌లో మోక్షజ్ఞ కనిపిస్తున్నాడు. మొన్నామధ్య అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నటించిన భగవంత్ కేసరి సినిమా షూటింగ్ సమయంలో సెట్ కు వెళ్లిన మోక్షజ్ఞ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కత్తిలా ఉన్నాడు అంటూ ఫ్యాన్స్ తెగ సంతోషపడుతున్నారు. ఇక ఇప్పుడు మోక్షజ్ఞ ఎంట్రీకి లైన్ క్లియర్ అయ్యింది. రీసెంట్ గా విడుదలైన ఫస్ట్ లుక్‌తో కేకపెట్టించాడు మోక్షజ్ఞ. మోక్షజ్ఞ డెబ్యూ మూవీ కోసం బాలకృష్ణ చాలా ప్లాన్ చేశారు. గతంలో బాలకృష్ణ మాట్లాడుతూ..



మా అబ్బాయ్ కూడా హీరోగా రాబోతున్నాడు.. యంగ్ హీరోల సలహాలు అతనికి కావాలి అని ఓ స్టేజ్ పై అన్నారు. అలాగే మోక్షజ్ఞ డెబ్యూ మూవీ సీనియర్ దర్శకుడు తేజ డైరెక్షన్ లో ఉంటుందని గతంలో వార్తలు పుట్టుకొచ్చాయి. కానీ ఆ ఛాన్స్ టాలీవుడ్ సక్సెస్ ఫుల్ దర్శకుడు ప్రశాంత్ వర్మ కు దక్కింది. సింబా అనే టైటిల్ తో మోక్షజ్ఞ సినిమాను తెరకెక్కించనున్నాడు ప్రశాంత్ వర్మ. హనుమాన్ సినిమాతో భారీ హిట్ అందుకున్న ప్రశాంత్ ఇప్పుడు మోక్షజ్ఞ కోసం ఎలాంటి కథను రెడీ చేశాడు అని అందరిలో ఉత్కంఠ మొదలైంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ఇప్పటికే రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా మోక్షజ్ఞ రెమ్యునరేషన్ కు సంబందించిన ఓ వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. తొలి సినిమాకు మోక్షజ్ఞ భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నడని టాక్ వినిపిస్తుంది. ఫస్ట్ సినిమాకే 20 కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటున్నాడని ప్రచారం జరుగుతోంది. ఈ మూవీకి బాలయ్య చిన్న కుమార్తె తేజశ్వని సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఇక ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది.



## 'దేవర' ప్రమోషన్స్‌లో జాన్వీ అందం

యంగ్ టైగర్ ఎన్టీఆర్, అతిలోక సుందరి జాన్వీ కపూర్ కలిసి నటించిన లేటెస్ట్ మూవీ 'దేవర'. తాజాగా ట్రైలర్ రిలీజ్ అవ్వడంతో దేవరపై అంచనాలు మరింత రెట్టింపు అయ్యాయి. సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో మూవీటీమ్ కూడా జోరుగా ప్రమోషన్స్ చేస్తోంది. ఎన్టీఆర్, సైఫ్ అలీఖాన్, జాన్వీ కపూర్ కూడా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఈవెంట్ కోసం జాన్వీ కపూర్ చీరలో దర్శనమిచ్చింది. ఎంబ్రాయిడరీ బ్లౌజ్, పింక్ కలర్ శారీలో మెరిసిపోయింది. వీటికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అదిరే పోజులు ఇచ్చింది. దీంతో ఆ పిక్స్ తెగ వైరల్ అయ్యాయి. అది చూసిన నెటిజన్లు ఆమె అందానికి ఫిదా అయిపోయారు. అదే సమయంలో ఆమె ధరించిన గులాబీ రంగు చీర, ఇయర్ రింగ్స్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. దీంతో వాటి ధర ప్రస్తుతం నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది. ఆ చీర ఖరీదు అక్షరాల రూ. 1,24,850 అని పోస్ట్ చేస్తున్నారు. అలాగే ఆ చీరకు పెయిర్ అప్ గా చెవులకు జాన్వీ పెట్టుకున్న ఇయర్ రింగ్స్ ధర రూ. 13 లక్షలు అని చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఈ విషయం తెలుసుకుంటున్న నెటిజన్లు షాక్ అవుతున్నారు. కాగా, తెలుగులో జాన్వీ కపూర్‌కు దేవరనే మొదటి చిత్రం. ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్ అరంగేట్రం చేయనుంది. యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో చిత్రాన్ని రూపొందించారట. సినిమాను రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. తొలి భాగాన్ని సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో టికెట్ల ప్రీ సేల్స్ రికార్డ్ స్థాయిలో అమ్ముడుపోతున్నాయి. విడుదలైన పాటలు కూడా సోషల్ మీడియా యూట్యూబ్‌లో ఫుల్ ట్రెండింగ్ అవుతున్నాయి.

## నా సినిమాలను అనువదించవద్దని మహేశ్ బాబు రిక్వెస్ట్

**విశ్వంభర, సినిమా :**

సూపర్ స్టార్ మహేశ్ బాబు - దర్శకుడు రాజమౌళి కాంబోలో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి #SSMB29గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. అయితే మహేశ్ బాబు తన సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంటారు. తాజాగా ఆయన ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది! హిందీ ఆడియెన్స్‌ను SSMB29తోనే పలకరించాలని ఫిక్స్ అయ్యారట. అందుకే SSMB29 రిలీజ్ అయ్యేవరకు తన పాత సినిమాలను హిందీలోకి డబ్ చేసి విడుదల చేయొద్దని కోరారట. థియేటర్‌లలో రిలీజ్ చేయొద్దని నిర్మాతలు విజ్ఞప్తి చేశారట. ఎందుకంటే ఇప్పటి వరకు ఆయన డైరెక్ట్‌గా ఏ హిందీ సినిమా చేయలేదు. దీంతో బీటౌన్‌లో ఆయనకు ఎస్ఎస్ఎంబీ 29నే తొలి చిత్రం అవుతుంది. అందుకే అక్కడి ప్రేక్షకులను అలరించేందుకు మహేశ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ఇకపోతే రాజమౌళి సినిమాకు సంబంధించిన ఏ విషయాన్ని బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత చేస్తున్న చిత్రం కానుండటం వల్ల అంచనాలను అంతకుమించి ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. చిత్రంలోని ప్రతి సన్నివేశం పర్‌ఫెక్ట్‌గా ఉండేందుకు మరింత శ్రద్ధ పెట్టారని సమాచారం. అందుకు తగ్గట్టే ప్రీ ప్రొడక్షన్ పనులను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారట.

# ఆ కారణంగా చాలా కోల్పోయా



**విశ్వంభర, సినిమా:** స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్ ను ఏలింది తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. సినిమా ఇండస్ట్రీని షేక్ చేస్తున్న సమస్యల్లో నేపోటిజం ఒకటి. చాలా మంది ఇండస్ట్రీలో నేపోటిజం గురించి మాట్లాడారు. సినీ వారసుల వల్ల చాలా మంది అవకాశాలు కోల్పోయారు కూడా. ముఖ్యంగా బాల్‌వుడ్ నటుడు సుశాంత్ సింగ్ మరణానంతరం నేపోటిజం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. నటనలో ప్రతిభను కనబరుస్తున్న వారిని కాకుండా వారసత్వం ద్వారా సినిమా అవకాశాలు అందుకుంటున్నవారు చాలా మంది ఉన్నారు. గతంలో చాలా మంది సినీ నటులు బంధుప్రీతికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఇప్పుడు నేపోటిజం కారణంగా తాను ఎదుర్కొన్న సమస్య గురించి స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడింది. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్ ను ఏలింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. నేను కూడా నేపాటిజం వల్ల కొన్ని సమస్యలను ఎదుర్కొన్నాను. కొన్ని సినిమాలు మిస్ అయ్యాయి. నన్ను సంప్రదించి కూడా ఆతర్వాత మరొకరిని తీసుకున్నారు. కానీ నేను దేనిని ద్వేషించే వ్యక్తిని కాదు. మా నాన్న ఆర్మీలో ఉన్నారు, నేను ఒకవేళ ఆర్మీలో చేరాలని నిర్ణయించుకుని ఉంటే.. నాకు సహాయం చేసి సలహాలు ఇచ్చేవారు, అలాగే ఇండస్ట్రీలోనూ జరుగుతుంది అది తప్పు అని చెప్పలేం' అని రకుల్ ప్రీత్ సింగ్ నెపోటిజానికి అనుకూలంగా మాట్లాడింది. రకుల్ ప్రీత్ సింగ్ ఎలాంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. 'గిల్లి' అనే కన్నడ సినిమాతో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత ఎంతో ఎత్తుకు ఎదిగింది. 2014 నుండి, ఆమె దాదాపు ఐదు, ఆరు సంవత్సరాల పాటు తెలుగులో అత్యంత డిమాండ్ ఉన్న నటిగా రాణించింది. అదే సమయంలో తమిళంలో కూడా చాలా మంది స్టార్ యాక్టర్స్ తో నటించింది. అలాగే రకుల్ పలు హిందీ సినిమాల్లో కూడా నటించింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ రెండు హిందీ సినిమాల్లో నటిస్తోంది. కాగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రముఖ నిర్మాత, నటుడు జాకీ భగ్నాని ఈ ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకున్నారు. ఈ ఇద్దరూ చాలా ఏళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి తర్వాత కూడా రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తూనే ఉంది.










Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com